Published from Vijayawada
PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ | సంపుటి:14 | సంచిక:242 | సోమవారం | జనవరి 26, 2026 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ
Vijayawada | Vol.No.14 | Issue No.242 | Monday | 26, January 2026 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages:12 | Rs 3\-
published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

# రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం

కేంద్ర నిధులతో నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టి పెట్టండి

ఏపీ అభివృద్ధికి నల్లమల సాగర్, పూర్వోదయ ముఖ్యం

బడ్జెట్ సెషన్‌లోనే అమరావతి రాజధానిగా రాజముద్ర

జిల్లాల కలెక్టర్ల సదస్సుకూ ఎంపీల వర్చువల్ హాజరు

టీడీపీపీ సమావేశంలో ఎంపీలకు సీఎం చంద్రబాబు నిర్దేశం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకంగా ఉండా లని, మన రాష్ట్రానికి ఇంకేం సాధించవచ్చనే దానిపై ఆలోచించి నిధులను రాబట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన టీడీపీపీ సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలు... కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులు వంటి అంశాలపై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి టీడీపీ లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు, మంత్రి లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు జరపడానికి ఎంపీలకు కొన్ని శాఖలను అప్పజెప్పామని... ఆయా శాఖలకు సంబంధించి ఏపీలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు మంత్రులు, సెక్రటరీలతో మాట్లాడాలని అన్నారు. కేంద్రంతో సంప్రదింపులు జరపాల్సిన సమయాల్లో ఆయా శాఖలకు సంబంధించి కేంద్రంలో ఉన్న ప్రతినిధులతో మాట్లాడి.. రాష్ట్రానికి మేలు జరిగేలా పనులను, నిధులను సాధించాల్సిన బాధ్యతను ఎంపీలు తీసుకోవాలని సీఎం చెప్పారు. రాష్ట్ర అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపీలు అందరూ వర్చువల్‌గా పాల్గొనాలని స్పష్టం చేశారు. వెనకబడిన ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజ్, పూర్వోదయ పథకం, పోలవరం-నల్లమల సాగర్... ఈ మూడింటిని ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలన్నారు. అలాగే ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఈ సెషన్లోనే బిల్లు పెట్టనున్నారని... దీనిపై కేంద్రంలోని సంబంధిత మంత్రి, అధికారులతో టచ్ లో ఉండాలని సీఎం సూచించారు. మిగతా 2లో..



## 2026 పోల్స్ కేవలం ఎన్నికలు కాదు..ప్రజాస్వామ్య యుద్ధం : టీవీకే విజయ్

చెన్నై: తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కేవలం పోటీగా కాకుండా అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య యుద్ధంగా అభివర్ణించారు టీవీకే విజయ్. ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని, దేనికీ రాజీపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. మిగతా 2లో..



## న్యాయం కోసం పోరాటమే మార్గమా ?

ప్రజాస్వామ్యానికి మచ్చగా మారుతున్న న్యాయ వ్యవస్థ

అఖిల భారత అభ్యుదయ వేదిక .. కడప జిల్లా ఉపాధ్యక్షులు కుప్పం వాసుదేవాచారి

ప్రజా భూమి తొండూరు :
ప్రజాస్వామ్య దేశంలో న్యాయం అనేది ప్రతి పౌరుడికి పుట్టుకతో లభించే మౌలిక హక్కు.అది ఎవరో ఇచ్చే దానం కాదు, అధికారుల కృప కాదు, ప్రభుత్వాల దయ కాదు.రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన స్పష్టమైన హామీ న్యాయం.కానీ నేటి వ్యవస్థలో ఆ హక్కుసులభంగా దక్కడం లేదు.న్యాయం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది,కోర్టుల్లో సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది,అధికారుల ముందు వేడుకోవాల్సి వస్తోంది.న్యాయం అడగాల్సిన పరిస్థితి రావడంప్రజాస్వామ్యానికి మచ్చ.న్యాయం దక్కకపోతేప్రజల నమ్మకం కూలిపోతుంది. మిగతా 2లో..



## పద్మశ్రీ అవార్డుల ప్రకటన - ఏపీ, తెలంగాణ నుంచి 11 మంది ఎంపిక

సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'

న్యూఢిల్లీ: ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది. మిగతా 2లో..

## ఆంధ్ర గిరిజనులను వణికిస్తున్న పెద్దపులి సంచారం

గిరిజన ప్రాంతాల నుండి మైదాన ప్రాంతం వైపు వెళుతున్న పెద్దపులి

సాంకేతిక పరిజ్ఞానం లేని ఫారెస్ట్ అధికారులు

ఆవులు దున్నపోతులే మాంసం టార్గెట్

దూడల రక్తం పిలుస్తూ ప్రయాణం చేస్తున్న పెద్దపులి







ఏలూరు జిల్లా నుండి ఎన్ లక్ష్మణ్ ప్రత్యేక కథనం

ఏజెన్సీ ప్రాంతంలో పెద్దపులి సంచారని గుర్తించి వారం రోజులైనా ఇప్పటివరకు అతిగా తీలేని పరిస్థితి నెలకొంది. వరుసగా ఆవులను దోడలను చంపుకుంటూ తింటూ తెలంగాణ రాష్ట్రం నుండి జీలుగుమిల్లి బుట్టాయిగూడెం కొయ్యలగూడెం ప్రాంతాలలో అనేక గ్రామాలలో తిష్ట వేస్తూ రాజహాసం వలకబోస్తూ తన రోడ్డుని మార్చుకుంటూ ఫారెస్ట్ అధికారులకు ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. అదిగో పులి ఇదిగో తోక అన్న సంధాన ఆ గ్రామాల నుండి ఈ గ్రామాలలోకి సంచరిస్తూ అడ్డొచ్చిన వాటిని తింటూ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది.

అటవీశాఖ అధికారులు వైఫల్యం కారణంగానే మైదాన ప్రాంతంలోకి ప్రవేశించింది

గత ఏడాది పాపికొండల అభయారణ్యంలో పులులు గణాంకాలు చేపట్టారు. పులులు తప్పుకున్నట్లు గణాంకాలులో పేర్కొన్నారు. మిగతా 2లో..





## చీకటి ఒప్పందంతోనే... రాయలసీమ లిఫ్ట్‌కు సమాధి !!

–డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే
- హంద్రీనీవాకు 40 టీఎంసీలు తరలించామంటూ నాటకాలు

–2012 నుంచే రాయలసీమకు కృష్ణాజలాలు
–2016-17లో 38 టీఎంసీలు... 2018–2019లో 39 టీఎంసీలు రాలేదా ?
–2019–20లో 47.34 టీఎంసీలు... 2020–21లో 45.65 టీఎంసీలు తరలింపు



ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

–నాలుగు సార్లు సీఎంగా ఉండి హంద్రీనీవాకు బాబు చేసింది శూన్యం
–40 టీఎంసీలను 5 టీఎంసీలకు కుదించింది చంద్రబాబే..!
–హంద్రీనీవాలో నేడు 3850 క్యూసెక్కుల ప్రవాహముంటే 63 టీఎంసీలు రావాలి కదా?
–3850 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసినా 2500 క్యూసెక్కులు కూడా రాకపోవడమేంటి ?
–హంద్రీనీవా కాలువ వెడల్పు, లైనింగ్ పేరుతో అవినీతి
–వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

( ప్రజాభూమి, అనంతపురం బ్యూరో )

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఏపీ సీఎం చంద్రబాబు చీకటి ఒప్పందం చేసుకుని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సమాధి కడుతున్నారని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేయడంతో సీమ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుండడంతో హంద్రీ నీవా ద్వారా 190 రోజుల్లో 40 టీఎంసీలు తరలించామంటూ డ్రామాలకు తెరలేపారని మండిపడ్డారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రచార ఆర్భాటం తప్పితే చిత్తశుద్ధితో ఏ పనీ చేయరని విమర్శించారు. అపద్ధాలు చెప్పడంలో చంద్రబాబుకు సాటి ఎవరూ రారని ఎద్దేవా చేశారు. హంద్రీనీవాకు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసి పునాదిరాయి మాత్రమే వేశారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 1996లో ఉరవకొండలో హంద్రీనీవాకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. మళ్లీ 1999లో 40 టీఎంసీలు కాదని 5 టీఎంసీలకే హంద్రీనీవాకు కుదించి ఆత్మకూరులో మరోసారి శంకుస్థాపన చేశారని తెలిపారు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 5 టీఎంసీల జీవోను రద్దు చేసి 40 టీఎంసీలకు చేశారని గుర్తు చేశారు. మిగతా 2లో..

ప్రజాభూమి



# చీకటి ఒప్పందంతోనే...రాయలసీమ లిఫ్ట్‌కు సమాధి !!

మొదటిపేజీ తరువాయి

ఆ తర్వాత పనులు వేగవంతం అయ్యా యని, దాని ఫలితంగానే 2012 నుంచి రాయలసీమకు కృష్ణాజలాలు వస్తున్నాయన్నారు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అనంత పురంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా హంద్రీనీవా సామర్థ్యాన్ని 10 వేల క్యూసెక్కులకు పెంచాలని తాము కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత 6300 క్యూసె క్కుల సామర్థ్యంతో పనులు చేయడానికి నిధులు మంజూరు చేయడంతో పాటు వైసీపీ హయాంలోనే టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. అదేవిధంగా శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీటిని తీసుకునేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని తెలిపారు. కానీ, 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన స్వార్థరాజకీయాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చీకటి ఒప్పందం చేసుకుని సీమ ప్రాజెక్ట్‌కు సమాధి కట్టారన్నారు. తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని ఉటంకించారు. హంద్రీనీవా ద్వారా 14 ఏళ్ల నుంచి రాయలసీమకు నీళ్లు వస్తున్నాయని.. ఎన్నడూ లేని విధంగా ఈసారే 40 టీఎంసీలు తెచ్చినట్లు చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. 1995 నుంచి 1999 వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు తన పాలనలోనే గాలేరు నగరి, హంద్రీనీవా పూర్తి చేసి ఉంటే.. 2004లో ఏర్పడిన బ్రిజేష్ ట్రిబ్యునల్‌తో రాయలసీమకు నీటి వాటా వచ్చేదని స్పష్టం చేశారు. చంద్రబాబు చేతగానితనంతోనే రాయలసీమ నీటివాటానే చేజార్చుకున్నామన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా హంద్రీనీవా ద్వారానే 2016–17లో 38 టీఎంసీలు..2018–2019లో 39 టీఎంసీలు వచ్చాయన్నారు. వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలోనే 2019–20లో 47.34 టీఎంసీలు... 2020–21లో 45.65 టీఎంసీలు హంద్రీనీవా ఎత్తిపోతల ద్వారా తరలించిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ, నేడు 12 పంపుల సామర్థ్యంతో 3850 క్యూసెక్కులు చొప్పున 190 రోజుల్లో 40 టీఎంసీలు తరలించామనడం హాస్యాస్పదమన్నారు. పైగా వంద రోజుల్లో హంద్రీనీవా తొలి, రెండో దశ పనులకు రూ.3 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పుకుంటున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు.

నిజంగా 3850 క్యూసెక్కులు తరలించి ఉంటే 190 రోజుల్లో సుమారు 63 టీఎంసీలు తరలించి ఉండాలని, మరి ఎందుకు కేవలం 40 టీఎంసీలే వచ్చాయని ప్రశ్నించారు. అందరూ కలిసి సీమ ప్రజలకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టు నీటి మట్టం 798 అడుగుల్లోనే తెలంగాణ ప్రభుత్వం విద్యుదుత్పత్తి పేరుతో నీటిని తోడేస్తోందని.. 800 అడుగులకు చేరగానే సాగుకు విడుదల చేసుకుంటున్నా చంద్రబాబు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శించారు. 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో తొలి దశ కాలువ వెడల్పు చేశామని చెప్పి తీరా ఇప్పుడు 2500 క్యూసెక్కులు కూడా తీసుకురావడం లేదన్నారు. దీనికి ఇంజనీరింగ్ అధికారులు సమాధానం చెప్పాలని తెలిపారు. పేరుకు మాత్రమే హంద్రీనీవా వెడల్పు చేశారని, రూ.3 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. సీమ హక్కులకు సమాధి కడుతూ 40 టీఎంసీలు తరలించామంటూ క్రెడిట్ చోరీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు కూడా ల్యాండ్ టైట్లింగ్‌పై దుష్ప్రచారం చేసి ఇప్పుడు వైఎస్ జగన్ తెచ్చిన రీసర్వే పనులే చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి విషయంలోనూ చంద్రబాబుకు క్రెడిట్ చోరీ చేయడం అలవాటుగా మారిందన్నారు. రాయలసీమ హక్కుల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## ట్రంప్ నిర్ణయంతో... ఇండియాకు భారీ లాభం



హెచ్ 1 బీ విసా వ్యవస్థ ప్రధాన లక్ష్యం నీరుగారుతోంది. అది ఇండియాకు అనుకూలంగా మారుతోంది. అమెరికా హెచ్ 1బి వీసాను తీసుకురావడం వెనుక ఉన్న కారణం.. అమెరికాలోని కంపెనీలు విదేశాల్లో ఉన్న నిపుణులను నియమించుకోవడం కోసం. కానీ హెచ్ 1 బి వీసా వ్యవస్థలో వస్తున్న మార్పులు, అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, తరుచూ వీసాలు తనిఖీ చేయడం, ఇంటర్వ్యూలు ఆలస్యం కావడం.. ఇండియన్ టెక్ నిపుణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. వారి ఆలోచన తీరును మార్చుతున్నాయి. ఎందుకంటే.. ఇండియాలో ఉన్న నిపుణులు ఉద్యోగం చేయడానికి అమెరికాను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకుంటారు. అందుకే టెక్ రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని చెలాయిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్, సాఫ్ట్ వేర్ డెవలప్మెంట్ రంగాల్లోని భారత నిపుణులు దశాబ్ధాలుగా అమెరికాకు వెళ్తున్నారు. కానీ ఇటీవల జరుగుతున్న మార్పులు వారిని ఆలోచింపజేస్తున్నాయి. దీంతో అమెరికా నుంచి ఇండియాకు రావాలని చాలా మంది ఆలోచిస్తున్నారు. అమెరికా వెళ్లాలనుకున్న వారు ఇండియాలోనే ఉద్యోగం చేయాలని భావిస్తున్నారు.అమెరికా హెచ్ 1 బీ వీసా వ్యవస్థలో తీసుకున్న మార్పులు.. ఇండియాకు అనుకూలంగా మారుతున్నాయి. \ చాలా మంది నిపుణులు ఇండియా నుంచే వివిధ కంపెనీలకు పనిచేయాలని నిర్ణయం తీసుకుంటున్నారు. ఆయా కంపెనీలు కూడా ఇండియాలో ఆఫీసులను ప్రారంభిస్తున్నారు. అమెరికన్ కంపెనీలు ఇండియాలో పనిచేయడానికి ఉద్యోగులకు అవకాశం కల్పిస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు, పూణే నగరాలు ఈ మార్పును ఒడిసిపట్టుకుంటున్నాయి. అమెరికాతో పోల్చితే ఉద్యోగభద్రత, స్థిరత్వం, స్టార్టప్ కంపెనీల పెరుగుదల, ప్రపంచ స్థాయి టెక్ సంస్థలు ఇండియాలో కార్యాల యాలు ప్రారంభించడం.. ఇండియన్ నిపుణుల్లో అమెరికా పట్ల ఆసక్తి తగ్గడానికి ప్రధాన కారణం. అమెరికాలో ఇన్నాళ్లు పనిచేసిన సీనియర్ నిపుణులు ఇండియాలో సొంత స్టార్టప్ కంపెనీ ప్రారంభించడమో, లేదా వేరే కంపెనీల్లో సీనియర్ స్థాయిలో ఉద్యోగంలో చేరడమో చేస్తున్నారు. ప్రపంచ స్థాయి కంపెనీలు కూడా ఇండియాలో పనిచేస్తున్న నిపుణులకు మంచి జీతంతో పాటు అవకాశాలను కల్పిస్తున్నాయి.ఇండియాలో మంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉండటం, ఫ్లెక్సిబుల్ వర్క్ మోడల్స్, బెటర్ ఎకోసిస్టమ్, గ్లోబల్ ఎక్స్‌పోజర్, స్టార్టప్ కంపెనీలకు ప్రభుత్వాల నుంచి గట్టి మద్దతు ఉండటం.. నిపుణులకు ఇండియా మంచి ఆప్షన్ గా మారింది. ఇండియాలో ఉండి కూడా పనిచేసే అవకాశాన్ని విదేశీ కంపెనీలు కల్పిస్తున్నాయి. హెచ్1బీ వీసా వ్యవస్థలో ఇదే అస్థిరత కొనసాగితే .. ఆవిష్కరణల్లో అమెరికాకు ఉన్న ఎడ్జ్‌ను కోల్పోయే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్టార్టప్ కంపెనీల నుంచి ఫోర్బ్స్ 500 కంపెనీల నిర్మాణం వరకు భారత నిపుణులే కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరిని కోల్పేతే అమెరికా భవిష్యత్తులో పోటీ ఇవ్వలేదు. హెచ్ 1 బీ వ్యవస్థను సులువుగా మార్చితే తప్పా అమెరికా టెక్ రంగంలో ఆధిపత్యాన్ని నిలబెట్టుకోలేదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పద్మశ్రీ అవార్డుల ప్రకటన - ఏపీ, తెలంగాణ నుంచి 11 మంది ఎంపిక

మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

# రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం

మొదటిపేజీ తరువాయి

వీటితో పాటు.. ఎన్డీఏ ప్రభుత్వం ఏపీలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందనే అంశాలను పార్లమెంటులో వివిధ సందర్భాల్లో ప్రస్తావించాలని సూచించారు. సభలో టీడీపీకి చెందిన ఎంపీలందరూ మాట్లాడాలని, సమస్యలు ఉత్పన్నమైనా పట్టు వదలకుండా ప్రయత్నించాలని ముఖ్యమంత్రి సూచించారు.

### వివాదాలు వద్దు... నీళ్లు కావాలి

కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెడుతున్న క్రమంలో ఏపీ ప్రాజెక్టు లకు నిధులు కేటాయించేలా చూడాలని ఎంపీలకు సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు తాజా అంచనాలు ఇచ్చామని సీఎం సమావేశంలో ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు... ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయాలని... దీనికి సంబంధించి రూ.12,000 కోట్లు ఇంకా కేంద్రం నుంచి రావాలని చెప్పారు. 2027 జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాల లోపు పోలవరం నిర్మాణం పూర్తి చేయగలిగితే బావుంటుంది. రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన జలవనరుల ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదని ముఖ్యమంత్రి అన్నారు. నల్లమల సాగర్ వంటి అంశాలు పార్లమెం టులో ప్రత్యక్షంగానైనా.. పరోక్షంగానైనా ప్రస్తావనకు వస్తే ఏపీ వాదనలు గట్టిగా వినిపించాలని సూచించారు. తెలంగాణ కాళేశ్వరం నిర్మించి... మంజీరాకు నీళ్లను తరలించినా... ఏపీ అభ్యంతరం చెప్పలేదన్న విషయాన్ని కేంద్రానికి అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఇదే సందర్భంలో నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో తెలంగాణ అభ్యంతరం చెప్పడం కరెక్ట్ కాదనే అంశాన్ని వివరించాలని సీఎం ఎంపీలకు స్పష్టం చేశారు. ఇక అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని, రెండో దశ అమరావతి కూడా ప్రారంభం కానుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### ఎక్కువ నిధులు రాబట్టడమే లక్ష్యం

పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని సీఎం చంద్రబాబు ఎంపీలకు వివరించారు. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లేన్ల రైల్వే ట్రాక్ వేసేలా చూడాలని చెప్పారు. ముఖ్యంగా రైల్వే శాఖలో ఎక్కువగా నిధులు ఉంటాయని.. వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలను రైల్వే శాఖ పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉందని... పార్లమెంట్ నియోజకవర్గాల్లో అలాంటివి ఏమైనా ఉంటే... ఆ పనులను గుర్తించి.. నిధులను తెచ్చుకుని పనులు చేపట్టాలని సీఎం ఎంపీలకు సూచించారు. వైద్య రంగంలో ప్రస్తుతం రెండో స్థానంలో ఏపీ ఉందని... పీపీపీ పద్దతుల్లో ఆస్పత్రుల నిర్మాణం చేపట్టేందుకు, వీజీఎఫ్ కూడా ఇచ్చేందుకు కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు. దీన్ని ప్రతి ఎంపీ దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వ్యవహరించాలని కోరారు. సభలో కానీ... క్షేత్ర స్థాయిలో కానీ కూటమి లక్ష్యాలకు విఘాతం కలిగించేలా ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవహరించవద్దని సీఎం ఆదేశించారు.

### జాతీయ అంశాలపైనా మాట్లాడండి

విభజన సమస్యలు, జాతీయ రహదారుల విస్తరణ, సాగరమాల ప్రాజెక్టుల్లో చేపడుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలన్నారు. కేంద్రం నుంచి ఏ మేరకు నిధులు రాబట్టవచ్చో చూడాలన్నారు. రాష్ట్రస్థాయి అంశాలే కాకుండా... జాతీయ స్థాయిలో ఎన్డీఏ చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవడంతోపాటు... ప్రతిపక్షాలు బీజేపీపై విమర్శలు చేస్తున్న సమయంలో ధీటుగా సమాధానం చెప్పేందుకు చొరవ చూపాలని సీఎం ఎంపీలకు సూచించారు. మరోవైపు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీలు కృషి చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. ఎంపీలు కూడా పార్టీ కార్యాలయానికి తరచూ వస్తుండాలని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిపై చర్చ జరుగుతోందని వెల్లడించారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో ఈ విషయం స్పష్టంగా కనిపించిందని చెప్పారు. దావోస్ లో తాను వివిధ సెషన్లలో జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులతో సమావేశమయ్యాయని... వారంతా ఇండియా సరైన మార్గంలో వెళ్తోందని చెప్పడంతో పాటు... ఏపీ అభివృద్ధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారని ఎంపీలకు లోకేష్ వివరించారు.

## 2026 పోల్స్ కేవలం ఎన్నికలు కాదు..ప్రజాస్వామ్య యుద్ధం

మొదటిపేజీ తరువాయి

అన్నాడీ ఎంకే ప్రత్యక్షంగా, డీఎంకే పరోక్షంగా బీజేపీకి సరెండర్ అయ్యాయని విమర్శించారు. తమిళనాడులో అవినీతి అంతానికి సమయం ఆసన్నమైందని చెప్పారు. డీఎంకే ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఆదివారం మహాబలిపురంలో నిర్వహించిన సభలో విజయ్ మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'ఇప్పుడు జరగబోయయేది కేవలం ఎన్నిక కాదు. ఒక ప్రజాస్వామ్య యుద్ధం. దీనికి నాయకత్వం వహించబోయే సేనాపతులు మీరే. ప్రస్తుతం అధికారంలో ఉన్న దుష్టశక్తిని, గతంలో రాష్ట్రాన్ని పాలించిన అవినీతి శక్తిని ఎదుర్కొనే ధైర్యం, దృఢ సంకల్పం కేవలం టీవీకేకు మాత్రమే ఉంది. ఏ దుష్ట లేదా అవినీతి శక్తి రెండు తమిళనాడును పాలించ కూడదు. అలాంటి పార్టీలను నిజంగా ధైర్యంగా వ్యతిరేకించే ధైర్యం, ధృడ సంకల్పం కేవలం మాకు మాత్రమే ఉంది. ప్రజలను రక్షించడానికి, హాని తలపెట్టే వారి నుంచి ఈ నేలను కాపాడానికి మేం ఇక్కడ ఉన్నాం. అంతేకాకుండా రాజకీయ నిజాయితీకి కట్టుబడి ఉంటాం. మేం ఎవరి కోసమో లేదా దేనికోసమో ఎప్పటికీ రాజీ పడం' అని విజయ్ అన్నారు. ఎన్నికలు, పొత్తుల గురించి చాలా అంచనాలు వేస్తున్నారని, తనని కూడా తక్కువ చేసి మాట్లాడతున్నారని విజయ్ తెలిపారు.

'మా కోసం ఎవరూ నిలబడరని చెబుతున్నారు. ఇది మాకు కొత్త కాదు. గత 30 సంవత్సరాలుగా ఈ పార్టీలు మమ్మల్ని తక్కువ చేసి మాట్లాడుతున్నారు. కానీ ప్రజలు మమ్మల్ని స్పష్టంగా, నిర్ణయాత్మకంగా అంచనా వేశారు. దేశం దీనిని గమనిస్తోంది. ప్రజలు నాపైనే కాకుండా, నా చుట్టూ ఉన్నవారిపై కూడా నమ్మకం ఉంచాలి. ఈ నమ్మకం లేదని నేను చెప్పడం లేదు, కానీ మనం ఆ దిశగా ప్రవర్తించాలి, పని చేయాలి. ఎవరి కోసమో రాజీ పడకూడదు. మనం ఐక్యంగా ఉండాలి. మీలో ప్రతి ఒక్కరూ నాకు ముఖ్యమైనవారే. మీరే ముందుండి పోరాడే యోధులు' అని విజయ్ పేర్కొన్నారు.

### అధికార, ప్రతిపక్షంపై విజయ్ విమర్శలు

అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేలను విజయ్ తీవ్రంగా విమర్శించారు. ఈ రెండు పార్టీ తమ వైఖరితో రాజీపడ్డాయని ఆరోపించారు. తమిళనాడులో గతంలో, ఇప్పుడు పాలిస్తున్న వారు బీజేపీకి బానిసలని విజయ్ విమర్శించారు. వారు తమ వేషధారణ కోల్పోకుండా ఆకర్షణీయమైన ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. అన్నాండీఎంకే ప్రత్యక్షంగా, డీఎంకే పరోక్షంగా పొత్తు పెట్టుకుందని అన్నారు. ఇదే ప్రజల్లో నిరాశను సృష్టించిందని అన్నారు. కానీ ప్రజలు టీవీకే విశ్వాసం చూపించారని, పార్టీకి హృదయపూర్వకంగా స్పందించారని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో టీవీకే స్థానాన్ని ప్రజలు సరిగ్గా అర్థం చేసుకున్నారని అన్నారు.భారత ఎన్నికల సంఘం టీవీకే పార్టీకి 'విజిల్' గుర్తు కేటాయించింది. దీన్ని ఆయన ఇక్కడ ఆవిష్కరించారు. ఆ సమయంలో వేదికపై విజిల్‌ను ఊదాడు. 2019లో వచ్చిన తన చిత్రం విజిల్‌లో సినిమాలోని కప్పు ముఖ్యం బిగిల్ అని డైలాగ్ కూడా చెప్పారు.

## ఆంధ్ర గిరిజనులను వణికిస్తున్న పెద్దపులి సంచారం

మొదటిపేజీ తరువాయి

తాజాగా తెలంగాణ రాష్ట్రం సరిహద్దులలో బుట్టాయిగూడెం మండలంలోని పని గ్రామాలలో పులి సంచరిస్తూ గిరిజలను ముప్ప తిప్పలు పెడుతుంది. పందిరి మామిడిగూడెం కామవరం గ్రామాల మధ్యన సోమవారం నాడే పశువులను పరిగెట్టించినట్లు గిరిజనులు తెలుపుతున్నారు. అదే ప్రాంతంలో గుబ్బల మంగమ్మ గుడికి వెళ్లేవారు కూడా గుర్తించినట్లు చెప్పారు. అప్పటికే తెలంగాణ ప్రాంతంలోని కావిడి గుండ్ల ప్రాంతంలో ఆవు పైన దాడి చేసినట్లు చెప్పారు. ఎంతమంది ఏం చెప్పినా ఫారెస్ట్ అధికారులు మాత్రం పాదముద్రికలు గుర్తించడం పైనే ఉన్నారు. పశువులు చంపిన ప్రాంతంలో ట్రాకింగ్ కెమెరాల పెడతామని చెప్పడం తూతూ మంత్రంగానే ఉంది. పెద్దపులి ఒకసారి ఆవు నుంచి కాని చంపిందంటే అది తిన్న తర్వాత మరొకసారి అదే ప్రాంతానికి వచ్చి తింటుందనేది జగమెరిగిన సత్యం. అది ట్రాకింగ్ కెమెరా లో కూడా స్పష్టమైంది. బంధించేటందుకు ఏర్పాట్లు మాత్రం శూన్యం. పెట్టకాలకు రాజమండ్రి నుండి ఒక ఫోను మాత్రం తీసుకొచ్చారు. ఆదివారం నాటికి మాత్రం అనేక గ్రామాలు తిరుగుతూ మైదాన ప్రాంతంలోని కన్నాపురం బుల్లిమెల గ్రామం మధ్యన మొక్కజొన్న తోటలో తిష్ట వేసింది. అప్పటికే ఒక ఆవు చంపి తిన్న దృశ్యం కాన వచ్చింది. పలు పశువులు తప్పించుకున్నాయి. ఈ పులిని ఎప్పటికీ బంధిస్తారో ప్రజలు ఎప్పటికీ ప్రశాంతంగా నిద్రపోతారు వేచి చూడాలి.

### గిరిజనులకు ధైర్యంగా శాసనసభ్యులు బాలరాజు అండ దండ

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు అండదండగా పోలవరం శాసనసభ్యులు నిలుస్తున్నారు. నేనున్నాను అని ధైర్యం నూరు పోస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో తిరుగుతున్న పులికి ఏ ఒక్కరూ భయపడవద్దని నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకుంటామని, నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యులు బాలరాజు అన్నారు. ఫారెస్ట్ అధికారులతో పాటు నష్టపోయిన రైతులను ఆదుకోవడం కోసం ఆయా ప్రాంతాలలో తిరుగుతూ రైతులకు మనోధైర్యం చెబుతున్నారు. ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించడానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నారు. నేనున్నాను అంటూ హామీ ఇస్తూ త్వరలోనే పులిని బంధించడానికి ఏర్పాట్లు చేస్తు న్నామని అన్నారు. కొయ్యలగూడెం మండలంలోని కన్నాపురం గ్రామం లో గల బిల్లిమెల గ్రామం మధ్యన మొక్కజొన్న తోటలో సంచరిస్తున్నట్లు కదలికలను బట్టి డోన్ కెమెరాతో చిత్రీకరిస్తూ ఉండగా పులి పెద్ద శబ్దంతో గాండ్రించడంతో అధికారి గణం, ప్రజలు ఉరుకుల పరుగులు పెట్టినట్లు తెలుస్తుంది. తెలంగాణ ప్రాంతం నుండి ఆంధ్ర రాష్ట్రంలో ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు 9 ఆవులు పైన దాడి చేసి చంపినట్లు రికార్డులు చూపిస్తున్నాయి.

### ఫారెస్ట్ అధికారులకు నైపుణ్యం లేకపోతే పక్క రాష్ట్రాల నిష్ఠాత్తులను తెప్పించండి

ఇన్ని రోజుల నుండి పులిని జాడ కనిపెట్టలేని పరిస్థితుల నేపథ్యంలో గిరిజన ప్రాంతంలోని ప్రజలకు బిక్కు బిక్కుమంటూ ప్రాణాలు అరిచేతులు పెట్టుకుని బతుకుతున్నారు. ఇప్పటివరకు పశువులు దూడలపైనే దృష్టి పెట్టిన పులి మనుషుల ప్రాణాలు రక్తం మరిగితే ఎట్లా ఉంటుందోనని తలసుకుంటూ ఉక్కురు బిక్కిరి అవుతున్నారు. ఏది ఏమైనా పులులు పట్టే నైపుణ్యం లేకపోతే పక్క రాష్ట్రం నుంచైనా నిష్ణాతులను తీసుకొని వచ్చి పులను బంధించి ప్రాణాలు కాపాడాలని ఈ ప్రాంతపు ప్రజలు కోరుతున్నారు.

## న్యాయం కోసం పోరాటమే మార్గమా ?

మొదటిపేజీ తరువాయి

అందుకే నేడు ఒక ప్రశ్న గట్టిగా వినిపిస్తోంది – "న్యాయం కోసం పోరాటమే మార్గమా?"ప్రజాస్వామ్య దేశంలో న్యాయం అనేది ప్రతి పౌరుడికి పుట్టుకతో వచ్చే హక్కు.అది ఎవరో ఇచ్చే దానం కాదు.ప్రభుత్వ కృప కాదు.అధికారుల దయ కాదు.రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన స్పష్టమైన హామీ న్యాయం.కానీ నేటి పాలనా వ్యవస్థలో న్యాయం హక్కుగా కాకుండా,అధికారుల చేతుల్లో ఉన్న "దయా దానం"గా మారిపోయింది.ఇది ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ప్రమాద సూచిక. న్యాయం అడగాల్సిన పరిస్థితి ఎందుకు ?న్యాయం హక్కు అయితేప్రజలు ఎందుకు కార్యాలయాల చుట్టూ తిరగాలి?న్యాయం హక్కు అయితేకోర్టుల్లో ఎందుకు సంవత్సరాల తరబడి కేసులు నడవాలి?న్యాయం హక్కు అయితేఅధికారుల ముందు ఎందుకు చేతులు జోడించి వేడుకోవాలి?ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది ప్రభుత్వాలే.కానీ వారు మౌనంగా ఉంటున్నారు.మౌనం కూడా ఒక రకమైన అన్యాయమే.

శక్తివంతులకు వేగం – బలహీనులకు ఆలస్యం నేటి వ్యవస్థలో డబ్బు, రాజకీయ బలం, అధికార పరిచయాలు ఉన్నవారికిన్యాయం వేగంగా లభిస్తోంది.కానీ రైతుకు?కూలీకి?నిరుద్యోగ యువకుడికి?బాధిత మహిళకు?వారికి న్యాయం అంటేఫైళ్లు, వాయిదాలు, హామీలు, నిరీక్షణ మాత్రమే.న్యాయం ఆలస్యం అయితేఅది న్యాయం కాదు.అది వ్యవస్థ వైఫల్యం. కోర్టుల్లో కేసుల భారం – ప్రభుత్వ నిర్లక్ష్యం కోర్టుల్లో లక్షలాది కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.న్యాయమూర్తుల సంఖ్య తక్కువ.మౌలిక వసతులు సరిపోవు.ప్రజలకు ఖర్చులు ఎక్కువ.ఇవన్నీ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం.న్యాయ వ్యవస్థను బలోపేతం చేయకుండా"న్యాయం ఇస్తున్నాం" అని ప్రచారం చేయడంప్రజలను మోసం చేయడమే. న్యాయం రాజకీయ ఆయుధమైంది న్యాయాన్ని ఎన్నికల హామీగా మార్చేశారు.న్యాయాన్ని ప్రచార సాధనంగా వాడుతున్నారు.న్యాయాన్ని రాజకీయ లాభాల కోసం మలుస్తున్నారు.న్యాయం అంటే ఓటు బ్యాంక్ కాదు.న్యాయం అంటే రాజకీయం కాదు.న్యాయం అంటే ప్రజల జీవితం. అధికారులు సేవకులా లేక రాజులా ?ప్రజల సేవకులైన అధికారులునేడు రాజుల్లా ప్రవర్తిస్తున్నారు.ఫైళ్లు కదలాలంటే సిఫార్సులు.పనులు కావాలంటే ఒత్తిడులు. న్యాయం కావాలంటే వేడుకోలు.ఇది ప్రజాస్వామ్యం కాదు.ఇది అధికార అహంకారం. మౌనం కూడా నేరమే అన్యాయం జరుగుతున్నప్పుడుమౌనంగా ఉండే సమాజం కూడాబాధ్యత వహించాలి. ప్రశ్నించని ప్రజలుజవాబుదారీ లేని ప్రభుత్వాల నుసృష్టిస్తారు. న్యాయం కోసం పోరాటం చేయని సమాజంతానే తన హక్కులను కోల్పోతుంది. యువతే ఆశ న్యాయం కోసం పోరాడే శక్తియువత చేతుల్లోనే ఉంది.సోషల్ మీడియా, ఉద్యమాలు,ప్రజా చర్చలు – ఇవన్నీ ఆయుధాలే."ఇది నా సమస్య కాదు"అనే భావనే వ్యవస్థల ఆయుధం.యువత మేల్కొంటే వ్యవస్థలు కదలక తప్పదు. రాజ్యాంగం ఏమంటుంది ?రాజ్యాంగం చెబుతోంది –ప్రతి పౌరుడికి సమాన హక్కులు.సమాన న్యాయం. సమాన అవకాశాలు.కానీ వాస్తవం ఏమంటోంది? అధికారం ఉన్నవారికి ప్రత్యేక న్యాయం. లేనివారికి నిరీక్షణ.ఇది రాజ్యాంగానికి అవమానం. న్యాయం దానం కాదు – బాధ్యత న్యాయం ఇవ్వడం ప్రభుత్వాల గొప్పతనం కాదు. అది వారి కర్తవ్యం.అది వారి బాధ్యత.అది ప్రజల హక్కు.న్యాయం ఆలస్యం చేయడం,న్యాయం నిరాకరించడం,న్యాయం వక్రీకరించడం – మూడు కూడా అన్యాయమే. న్యాయం ఎవరో ఇచ్చే బహుమతి కాదు.అది ప్రజల రక్తంలో ఉన్న హక్కు.అది రాజ్యాంగం ఇచ్చిన శక్తి.అది ప్రజాస్వామ్యానికి ప్రాణం.ప్రభుత్వాలు న్యాయం ఇవ్వడంఉపకారం కాదు –బాధ్యత.న్యాయం ప్రజల హక్కు.దానం కాదు.రాజ్యాంగ హామీ.



## రథసప్తమి సందర్భంగా సిద్దవటం మండలంలో ఘనంగా పూజలు

ప్రజాభూమి, సిద్దవటం



సిద్దవటం మండలం కొత్త మాధవరం 1,2,3 వార్డులో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రథసప్తమి పర్వదినం సందర్భంగా తెల్లవారు జాము నుండి స్వామివారికి పంచామృత అభిషేకాలు చేసి పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మేళతాళా లతో గర్భాలయం చుట్టూ ఉత్సవ మూర్తులను అంగరంగ వైభవంగా పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదా లను అందచేసారు.

ఈ పూజా కార్యక్రమాలకు ఉభయదా తలు మాధవరం-1 గ్రామానికి చెందిన శ్రీరాందాసు వెంకటసుబ్బయ్య వారి కుటుంబ సభ్యులు ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా మాధవరం-1 గ్రామంలో పద్మశా లీయుల కులదైవం శ్రీ భద్రావతి భావనారాయణ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## భక్త వీరాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు



ప్రజాభూమి, సిద్దవటం

మండలంలోని కొత్త మాధవరం1,2,3 వార్డులో వెలసిన శ్రీ భక్త వీరాంజనేయ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృత అభిషేకం, గణపతి పూజ, ఆకుపూజ,వడమా లపూజ, వివిధ రకాల పూలతో అలంకరణలు, సహస్రనా మార్చన చేశారు. శనివారం ఉదయం 6గంటల నుండి ఆదివారం ఉదయం వరకు 24గంటలు అఖండ దీపారాధన, భజనలు నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని నేత్రపర్వంగా వివిధ రకాల పూలతో, విద్యుత్ కాంతులతో అలంకరించి బాజా భజంత్రీల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆంజనేయుని సేవకులు ప్రతి ఒక్కరికీ తీర్థప్రసాదాలను అందచేశారు.

## వెంకటరామయ్య మృతి బాధాకరం

### మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ రవీంద్రారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కాశి నాయన మండలం గంగనపల్లె చెరువు కట్ట పై శనివారం ప్రమాదవశాత్తు టిప్పర్ ఢీకొని మల్లెబోయిన వెంకటరామయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసి రెడ్డి రవీంద్రారెడ్డి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు.

అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడవద్దు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయనతోపాటు స్థానిక టిడిపి నాయకులు పోలిరెడ్డి తదితరులు ఉన్నారు.

## సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన దేవదేవుడు

ప్రజాభూమి,పులివెందుల



శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటర మణ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవా లలో భాగంగా రథ సప్తమి సందర్భంగా ఆ దేవదేవుడు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవా లలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు వరదా చార్యులు స్వామివారికి తెల్లవారుజాము నుంచి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్ర నామార్చన నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం. స్వామివారి ఉత్సవ విగ్రహాలతో సూర్యప్రభ వాహనంపై పూల అంగళ్ళ వరకు గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమా న్ని నిర్వహించారు. సాయంత్రం అర్చకులు వెంకట రమణ స్వామికి ఉంజల్ సేవ నిర్వహించారు. రాత్రి ఆ దేవదేవుడు శేష వాహనంపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

## వీరభద్రునికి మహాకుంభ నివేదన

### ఉగ్రరూపంలో ఉన్న వీరభద్రుడిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని అలవల పాడు రోడ్ లో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆ ల య ంలో మాఘమాసం పురస్క రించుకొని రథసప్తమి సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామికి మహాకుంభ నివేదిక (మహా నైవేద్యం )కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ గూడూరు గురు ప్రసాద్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మఠం బసవ రాజు స్వామి, మఠం రుద్రా , మఠం ఈశ్వరయ్య , యోగానంద స్వాములు శ్రీ వీరభద్ర స్వామిని ప్రత్యేక పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నం రాశి గా పోసి, ఆ రాశిలో పిండి పదార్థాలతో వండిన వంటకాలు, పండ్లు కూరగాయలు కలిపి స్వామివారికి మహా కుంభ నివేదన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు వీరభద్ర స్వామికి ఖడ్గాలు చెబుతూ ఈ కార్యక్రమాన్ని ఒక వేడుకగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి మంగళహారతి ఇచ్చిన అనంతరం మహా నైవేద్యాన్ని భక్తులు ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహిం చి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ దక్ష యజ్ఞాన్ని వినాశనం చేసిన వీరభద్రుడు మూడవ కన్ను తెరిచి అత్యంత ఉగ్ర రూపంలో ఉంటాడు అని,లోక కల్యాణం కోసం ఆ ఉగ్రతను తగ్గించి, భక్తులను అనుగ్రహించాలని కోరుతూ ఈ మహా కుంభ నివేదన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నట్లు పురాణాలు చెబుతూ వస్తున్నాయన్నారు. అనంతరం వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు.



## వైయస్ జయమ్మ వర్ధంతి వేడుకల్లో వైయస్ విజయమ్మ

ప్రజాభూమి,పులివెందుల



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాతృమూర్తి వైయస్ జయమ్మ 40వ వర్ధంతి వేడుకలకు వైఎస్ విజయమ్మ కుటుంబ సభ్యులు ఆదివారం పాల్గొ న్నా రు. ఈ సందర్భంగా పట్టణంలో ని డిగ్రీ కళాశాలకు వెళ్లే రోడ్డు సమీపంలో ఉన్న వైయస్ కుటుంబీకుల సమాధుల తోటలో ఆమె సమాధికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం ఫాదర్లచే ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రసూల్, జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య, గంగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీనివాస్ థియేటర్ సమీపంలో ఉన్నగీతా మందిరములో మానవత స్వచ్ఛంద సంస్థ నెలవారి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అన్నారెడ్డి దామోదర రెడ్డి మాట్లాడుతూ మానవత అందిస్తున్న సేవలను ప్రశం సించారు. ఈ సంస్థలో నేను కూడా శాశ్వత సభ్యునిగా చేరడం ఆనందదాయకముగా ఉందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మానవత డైరెక్టర్ ఏ వి గోపాల్ రెడ్డి శాశ్వత సభ్యత్వ మును స్వీకరించిన దామోదర రెడ్డి ని అభినందించారు. మానవత స్వచ్ఛంద సంస్థ కార్యవర్గ సభ్యులు వీరిని ఘనంగా సత్కరించారు. మానవత సెక్రటరీ ఎంవి శేషయ్య , కోశాధికారి బండి హరి చంద్రా రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ బి.జయ రాజు ,సంస్థ చేపట్టిన కార్యక్రమా లను వివరించా రు. ఈ సమావేశములో సంస్థ మాజీ సెక్రటరీ ఏ.నాగేంద్ర దీనబంధు ఆశ్రమ నిర్వాహకులు జనార్ధన రెడ్డికి పదవ తరగతిలో ప్రధమ,ద్వితీయ, తృతీయ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతిగా ఇవ్వవలసిన నగదును జనార్దన్ రెడ్డికి అందజేశారు.

## విజేతలకు బహుమతులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని డాక్టర్ వై.యస్.ఆర్ ఇండోర్ బాడ్మింటన్ స్టేడియం లో రిపబ్లిక్ డే ని పురస్కరించుకుని రిపబ్లిక్ డే బాడ్మింటన్ ట్రోఫీ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా డాక్టర్ హర్ష వర్ధన్ రెడ్డి , వ్యవసాయ పశు పరిశోధన అధికారి శివ, స్టేడియం సెక్రెటరీ ఖజా అధ్యక్షతన స్టేడియం సూపర్ వైజర్, కోచ్ యేసుదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాట్మెంటన్ లో గెలిచిన విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయన్నారు.

## లక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజా భూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి



ఈరోజు దేవలంపల్లి లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, రాయచోటి లక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటుచేసి దాదాపు 225 మందికి ఉచిత వైద్య సేవలు, మరియు ఉచితంగా మందులు పంపిణి చేసారు. రాయచోటి కలెక్టర్ ఆఫీస్ కు దగ్గరలో అధునాతన వసతులతో నిర్మించి అతి తక్కువ ధరలతో వైద్య సేవలు చేస్తున్నారు. లక్ష్మి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనే జంగ్ డైరెక్టర్ పలుచూరి. శివయ్య పరివేక్షణలో డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ పగడాల మణికంఠ బాబు, డాక్టర్ భవ్య,డాక్టర్ నిషార్ అహ్మద్,డాక్టర్ చక్రవర్తి యాదవ్,డాక్టర్ జియావుళ్ళ గారు జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనిక్,డాక్టర్ల బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మానవతా అధ్యక్షులు ఉమాపతి రెడ్డి, ఛైర్మెన్ ఏ యస్ బాలసుబ్రహ్మణ్యం, సెంట్రల్ కమిటీ కన్వీనర్, వై. ప్రసాద్ యాదవ్, కన్వీనర్ ఆర్ శివయ్య, కోశాధికారి పి రవిశంకర్, డైరెక్టర్లు వి,రమణారావు, బి రామాంజ నేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఈ వి కృష్ణ చైతన్యరెడ్డి, హెచ్.పి గ్యాస్ మనోహర్ రెడ్డి, రెహమాతుళ్ళ పాల్గొన్ని మానవతా నెల వారి సమావేశం ఏర్పాటు చేసారు. అధ్యక్షులు, ఛైర్మెన్ మాట్లాడుతూ మండలంలో ఇంకా పేద ప్రజల కోసం మరిన్ని ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్ర మంలో లక్ష్మి హాస్పిటల్ సిబ్బంది చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సమర్ధవంతమైన పరిపాలనకు "ఓటు" సరైన ఆయుధం:జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేముల

భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటామని, ఓటు హక్కును వినియోగించుకుందాం, సమర్ధవంతమైన, ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం మన వంతు పాత్ర పోషిద్దామని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ ఓటు హక్కు లేని వారు 18 సం,, నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకొని ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని, రాబోవు ఎన్నికల్లో సమర్ధవంతమైన, సుస్థిరమైన పరిపా లనను అందించే నాయకులను "ఓటు" హక్కు అనే ఆయుధంతో ఎన్నుకుందామని తెలియజేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో సమర్ధవంతమైన పరిపాలనను అందిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకొందామని దాసరి రవిశంకర్ తెలిపారు.

## నిత్యపూజయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు



ప్రజాభూమి, సిద్దవటం

రథసప్తమి పండుగను పురస్కరించుకుని లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజయ్య స్వామిని దర్శించుకున్న రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కుటుంబీకులు కోనలో ఆయనకు ఆలయ సంప్రదాయాలతో అర్చకులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు కుటుంబీకులు శివ పార్వతులకు ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు



అనంతరం ఆలయ స ంప్రదాయాల తో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ టిడిపి ఇంచార్జ్ చమ్మర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ పంచలింగాల గుడి వద్ద నుండి కాలినడకన వచ్చే భక్తులకు రహదారి, మహిళలకు టాయిలెట్ గదులు ఏర్పాటుకై శాశ్వత పరిష్కారం దిశగా కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎండోమెంట్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు ఆలయంలో ఆలయ అర్చకులు ఒకరే ఉన్నారని, మరొకరిని, నియమించేందుకు పాలకవర్గ సభ్యులు తీర్మానం చేసి నివేదిక పంపాలని, ఎండోమెంట్, ఇంచార్జ్ ఈవో శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు. రానున్న మహాశివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు, మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలని దూర ప్రాంతాల నుండి వివిధ వాహనాల్లో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్వామివారి దర్శనం కలిగే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఎండోమెంట్ ఇన్చార్జి ఈవో శ్రీధర్, చైర్మన్ రాజేంద్రప్రసాద్, ఆలయ అర్చకులు, సుబ్రహ్మణ్యం శర్మ, టిడిపి మండల అధ్యక్షులు, రాజశేఖర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు, నాగ ముని రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు, చలమయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు, నియోజకవర్గం రైతు విభాగపు కార్యదర్శి, మల్లు వెంకట సుబ్బారెడ్డి, పార్ల శ్రీనివాసులు కృష్ణ యాదవ్, తదితర మండల టిడిపి నేతలు ఎండోమెంట్ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విబి జి రామ్ జీ చట్టం వద్దు ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టంనే అమలుపరచాలి

### కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజవర్గం చక్రాయపేట మండలం బి.టి. పల్లెలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, చక్రాయ పేట మండల పార్టీ అధ్యక్షుడు మూలం రెడ్డి రామాంజనేయులు రెడ్డి,వేంపల్లి మండలాధ్యక్షులు బీగాల రామకృష్ణ, కిస్సాన్ సెల్ పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు బద్రీనాథ్,జిల్లా నాయకులు వేమయ్య,చక్రాయపేట మండల నాయకులు శేఖర్,రాజా లతోకలిసి విబి జీ రామ్ జి చట్టం వద్దు ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టం అమలు పరచాలని కోరారు .ఈ సందర్భంగా మాట్లాడు తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివ రకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీల కు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధు లు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణా న్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో రథసప్తమి వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని పార్నపల్లె రోడ్డు లో ఉన్న శ్రీ సరస్వతి విద్యా మందిరం పాఠశాలల్లో రథసప్తమి వేడుకల ను అత్యంత భక్తిశ్రద్ధలతో,సంప్రదాయబ ద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు 12 మంత్రాలతో సూర్య నమస్కారా లు, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సూర్యుని ప్రాముఖ్యతను తెలిపే ప్రసంగాలతో విద్యార్థులలో ఆధ్యాత్మికత, క్రమశిక్షణ పెంపొందిం చేలా ఈ వేడుకలు నిర్వహించారు.

## భక్తీ శ్రద్దలతో రథసప్తమి వేడుకలు

### - రథోత్సవంలో విహరించిన శ్రీ వెంకటేశ్వర స్వామి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తీ శ్రద్దలతో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర వ్వహించామ ని ఆలయ ఈఓ సుభాష్, దేవస్థాన చైర్మన్ వెంకటరమణ లు తెలిపారు. దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్, సహాయ అర్చకులు తిరుమల వేణు నేతృత్వంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రథసప్తమి ఆస్థాన పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను ఉత్సవ రథంపై కొలువుతీర్చి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణ పురవీధుల్లో ఎన్నడూ లేని విధంగా మహిళలు ఉత్సాహంతో భక్తీ శ్రద్దలతో గోవింద నామస్మరణతో రథాన్ని లాగారు. రథోత్సవం ఉభయదారులుగా దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు ఎద్దుల వెంకట సుబ్బారెడ్డి వ్యవహరించారు.

భక్తులు టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు పాలకమండలి సభ్యులు అద్దంకి రామయ్య సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు సుబ్రహ్మణ్యం, రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## జగన్నాధపురం గ్రామంలో నిర్వహిస్తున్న కోడిపందాలపై కేసు నమోదు.

**రూ 3,80,000/- నగదు స్వాధీనం.**



**ప్రజాభూమి ప్రతినిధి పెదవేగి.**

పెదవేగి మండలంలోని జగన్నాధపురం గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్, ఎస్ఐ హరి గోపాల్ దెందులూరు ఎస్ఐ శివాజీ సిబ్బంది తో కలిసి కోడి పందేలు స్థావరంపై దాడి చేసి 07 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3,80,000 నగదును నగదు, 3 మోటార్ సైకిల్ లు మరియు 4 కోడి పుంజులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పెదవేగి ఇన్స్పెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నివారణ కొరకు మారుమూల ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పేకాట కోడి పందాలు ప్రజల జీవితాలపై దుష్ఫలితాలు కలిగిస్తాయిఅని, మద్యం అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడినా, వారిపై కఠిన చర్యలు తప్పవు. గ్రామీణ ప్రజలు తమ భవిష్యత్తును నాశనం చేసే ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలి అని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించే వారి యొక్క సమాచారాన్ని డయల్ 112 ఈ కు గాని దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో తెలియపరచాలని సూచించారు.సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా పెదవేగి ఇన్స్పెక్టర్ తెలియ చేసినారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు, పరిసర ప్రాంతాల్లో ప్రత్యక్ష దైవం సూర్యనారాయణ స్వామి పండుగగా పేర్కొనబడే రథసప్తమి పర్వదినం పట్టణంలోని కోడుగట్టు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం, శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, రామాలయాలు లో రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సూర్యనారాయణ స్వామి రథం ఉత్తర దిశగా తరలించే విధాన్ని రోజుని రథసప్తమి పండుగగా పేర్కొంటారు. ఈ రోజున సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్న, పూజించిన మంచి జరుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. దీంతో పిల్లలు పెద్దలు ఆలయాల్లో స్వామివారిని దర్శించుకున్నారు.

## అభయ ఆంజనేయస్వామి అన్నప్రసాద ట్రస్టుకు 1 లక్ష విరాళం.

**ప్రజా భూమి ప్రతినిధి పెదపాడు.**



కృష్ణాజిల్లా బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామ వాస్తవ్యులు యర్రం శెట్టి వెంకట రామాంజనేయులు కుటుంబ సమేతంగా అప్పన్ వీడు గ్రామంలో గల, అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించి, శ్రీ స్వామి వారి అన్నప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా ?.1,00,000/- లు సమర్పించినారు. వీరికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి శ్రీ స్వామి వారి చిత్రపటం అందజేసినారు. ఈ కార్యక్రమంలో లో దేవస్తానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పాలకొల్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ కు రెండవ సారి కమీషనర్ అవార్డు

**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**



పశ్చిమ గోదావరి జిల్లా

పాలకొల్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ కు వరుసగా రెండవ సారి ప్రతిష్టత్మాకమైన కమీషనర్ అవార్డు లభించింది.మొదటి సారి కమిషనర్ అవార్డు2025 జనవరి 26 గణతంత్ర దినోత్సవంలో అప్పటి కమీషనర్ నిశాంత్ కుమార్, ఐఏఎస్, నుండి అవార్డు తీసుకున్నారు. ఈ సంవత్సరం(2026, జనవరి 26 న రిపబ్లిక్ డే సందర్భంగా కమిషనర్ అవార్డు ను అందుకోనున్నారు.పాలకొల్లు సర్కిల్ పరిధిలో గల కళాశాలల్లో మరియు పాఠశాలల్లో,యువత టార్గెట్ గా యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ సమావేశాలు పెట్టి యువతను వ్యసనాల బారిన పడకుండా కృషి చేస్తున్న కారణం గా ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ రెండో సారి కూడా ఈ అవార్డు కు ఎంపికయ్యారు.సీఐ శ్రీనివాస్ రెండో సారి ఈ అవార్డు కు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.ద

## ఘనంగా అఖిలభారత గణతంత్ర చదరంగ పోటీలు

**తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 270 మంది విద్యార్థులు హాజరు.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**

రావులపాలెం - కాల్వ్యాజియన్ చెస్ అకాడమీ, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అఖిలభారత గణతంత్ర చదరంగ పోటీలు అట్టహాసంగా జరిగాయి. అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మనూ మాథ్యూ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త చిన్నం తేజా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీ రావులపాలెంలో ఉండటం గర్వకారణమని, విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న యాజమాన్యాన్ని అభినందించారు. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 270 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడం విశేషమని తెలిపారు. అండర్--16, అండర్--13, అండర్--9 విభాగాలలో బాల బాలికలకు విడివిడిగా పోటీలు నిర్వహించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న రెవరెండ్ ఫాదర్ గుత్తికొండ స్లీవరాజు క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని పేర్కొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ప్రతినిధులు, అకాడమీ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## నెల్లిపాక లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి ఏటపాక**



మండలంలోని నెల్లిపాక ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగినది.ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరునికి లభించిన పవిత్ర హక్కు ప్రతి పౌరుడు తన ఓటు వినియోగించుకోవడం వారి యొక్క ప్రధాన భాధ్యత అని , అందరి ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేపించి , ఓటర్లకు సన్మానం జరిపించి , ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు బిఎల్వోలు వెంకటరమణ , స్వరూపరాణి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పుట్టి రమేష్ బాబు, గద్దల రమణయ్య ,గంపల అనిత , ఐనాల నగేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన పార్లమెంట్,జిల్లా అధ్యక్షుడు రామరాజుకు అభినందనలు వెల్లువ

**ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు**



నూతనంగా నియమితులైన టిడిపి నరసాపురం పార్లమెంట్ ఇంచార్జి మరియు పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మంతెన రామరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పితాని మోహన్ లను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ మంత్రి పీతల సుజాత, కర్నెన గవురు నాయుడు, రోజరామని,పెచెట్టి బాబు అభినందనలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి..

**మంత్రి నిమ్మల రామానాయుడు**

**ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు**



రాష్ట్రంలో పనిచేసేది కూటమి ప్రభుత్వమేనని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని అధిక నిధులు వెచ్చించి సురక్షిత తాగునీరు అందిస్తుందని అటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలంలో కోటి 67 లక్షలతో తాగునీటి సరఫరా అభివృద్ధి పనులకు సంబంధించి దగ్గులూరు గ్రామంలో రూ.50.40 లక్షలు, గవరపేట గ్రామంలో మంచినీటి పథకం ప్రారంభం రూ.40.50 లక్షలు, మరో 15 లక్షలతో

పైప్ లైన్, టాప్ కనెక్షన్స్ వంటి పనులకు కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. మరియు పాలమూరు గ్రామంలో రూ.61.20 లక్షలతో మంచినీటి పథకాన్ని మంత్రి రామానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని, కనీసం సురక్షిత తాగునీరు అందించలేక పోయిందన్నారు. కుళాయిల ద్వారా తాగునీరు అందుతున్న గొంతు తడుపుకునేందుకు ఉపయోగపడేది కాదని, కల్లాపులు వేసుకోవడానికి మాత్రమే వినియోగించే వారాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాగునీటికి ప్రాధాన్యత నిచ్చింది అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లోనే కాదు ఈ మూడు గ్రామాల్లోనూ గత టిడిపి ప్రభుత్వంలో, నేడు ప్రభుత్వంలో మాత్రమే అభివృద్ధి పనులు జరిగాయని మంత్రి రామానాయుడు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్ మోహన్ మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గం లో రూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అంటే మంత్రి రామానాయుడు కృషియేనని ఆయనకు నియోజకవర్గం పట్ల, ప్రజల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎ ఎం సి చైర్మన్ కోడి విజయభాస్కర్, సర్పంచ్ పంచదార స్వామి నాయుడు, సర్పంచ్ పొలిమిర వెంకటేశ్వరరావు, సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం , నాయకులు పాములు రజని కుమార్, గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, పణుతుల సూరిబాబు, కామిశెట్టి అయ్యప్ప నాయుడు,ఫారెస్ట్ కార్పొరేషన్ అభివృద్ధి డైరెక్టర్ మల్ల వెంకట మురళి, టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ ఎల్లపు లోకేశ్వరరావు, పెనుమత్స శ్రీనివాస్రాజు, అండెకోటి వీరభద్రం, వడ్డేగని, కొక్కిరిమెట్ట నాగేశ్వరరావు, బుంగ జ్ఞాన ప్రకాష్, సాధనల దుర్గ బాబు పణుతుల చిన్న నాగేశ్వరరావు, బొక్క శీను బాబు, పణుతుల రమేష్, సామంత పూడి అవతార్ రాజు, వరద ధనరాజు, గోళ్ళ రమాకాంత్, బొప్పె నాగేంద్ర, సామంతపూడి రామకృష్ణంరాజు, , యల్లపు సత్యనారాయణ,, దాడి వీరబాబు, బీశెట్టి శివ, సూరిశెట్టి ఆదినారాయణ గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా "జాతీయ ఓటర్ల దినోత్సవం"

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు కళాశాలవిద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన కళాశాల ఎన్ ఎస్ ఎస్, రాజనీతి శాస్త్రం మరియు స్థానిక రెవెన్యూ విభాగముల సంయుక్త ఆధ్వర్యంలో నేడు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కామరపుకోట మండల తహశీల్దార్ జి. ఎలీషా ప్రసంగిస్తూ ఓటు యొక్క ప్రాముఖ్యత తెలియజేయడంతో పాటు ఓటు హక్కు మాత్రమే కాదు బాధ్యత మరియు భవిష్యత్తు కాబట్టి అందరూ ఓటు వినియోగించుకొవాలని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్ ఎన్ లక్ష్మి ని సత్కరించడం జరిగింది. అనంతరం ఓటు వినియోగం పై అందురూ కలిసి "ప్రతిజ్ఞ" మరియు "అవగాహన ర్యాలీ" నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో విజేతలకు స్థానిక తహశీల్దార్ బహుమతులు అందజేయడంతో పాటు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఆడమిల్లి సర్పంచ్ జి కేశవరావు , రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు ధారావతు మల్లేష్, ఇతర అధ్యాపక సిబ్బంది ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, బి రాజు, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, రెవెన్యూ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు వాటర్ గా నమోదు చేయించుకోవాలి

**ఎమ్మార్వో ఉదయ్ కుమార్**

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**




ప్రతి ఒక్కరు వాటర్ గా నమోదు చేయించుకోవాలని జీలుగుమిల్లి తాసిల్దారు ఉదయకుమార్ అన్నారు. నేషనల్ వాటర్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. తాసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహింప చేశారు. జగదాంబ సెంటర్లో మానవారం నిర్వహించి విద్యార్థులకు ఓటు హక్కు పైన అవగాహన కలిగించారు. ఉత్తమ బూతులేవుల ఆఫీసర్లకు బహుమతులను అందజేశారు. వాటర్స్ డే సందర్భంగా బ్యాచిరేసిన పోటీలను నిర్వహింపజేసి ఉత్తమ విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, విద్యార్థిని విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు

## ఇంటర్ విద్యార్థులకు కీలక సమాచారం.

**విడుదల చేసిన బోర్డు అధికారులు.**

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**




ఆంధ్రప్రదేశ్లో ఇంటర్?మీడియట్ విద్యార్థులకు కీలకమైన సమాచారం వెలువడింది. రాబోయే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల హాల్ టికెట్లను రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు అధికారికంగా విడుదల చేసింది. ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు 2 సెషన్లలో (9.00 ఏయం -12. పీఎం 2.00 పీఎం- 5.00 పీఎం) ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్లు తెలిపింది. ఫస్టియర్ హాల్ టికెట్ నంబర్/ ఆధార్ నంబర్, పుట్టిన తేదీని నమోదు చేసి డౌన్?లోడ్ చేసుకోవచ్చని సూచించింది.వెబ్?సైట్?లో, మన మిత్ర సర్వీసు(9552300009)లో అందుబాటులో ఉన్నట్లు చెప్పింది.హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకున్న తర్వాత, అందులో విద్యార్థి పేరు, ఫొటో, సంతకం, పరీక్ష కేంద్రం పేరు, కేటాయించిన తేదీలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ ను - సంప్రదించాలని బోర్డు అధికారులు సూచించారు.

## ఓటరుగా నమోదు కావడం ప్రతి ఒక్కరికి గర్వకారణం..

**ర్యాలీ ని జెండాఊపి ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ.**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**



జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక ఇండోర్ స్టేడియం నుండి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ ని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ జెండా ఊపి ప్రారంభించారు. ఓటరుగా నమోదు కావడం ప్రతి ఒక్కరికి గర్వకారణమని, ఓటువేసే వ్యక్తి ప్రజాస్వామ్యానికి శక్తి అని అన్నారు. ఓటు హక్కు శక్తి ని తెలియజేస్తూ ప్లే కార్డ్స్ ను చేతబట్టి నినాదాలతో విద్యార్థినీ విద్యార్థులు, అధికారులు, సైకిల్ ర్యాలీని కొనసాగించారు. ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞను జేసీ చేయించారు. అనంతరం ర్యాలీ ఫైర్ స్టేషన్ సెంటర్, గవర్నమెంట్ ఆసుపత్రి, అమీనాపేట ల మీదుగా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఓటరు దినోత్సవం కార్యక్రమానికి చేరుకున్నారు.కార్యక్రమంలో ఆర్ డి ఓ అచ్యుత అంబరీష్, సెట్ వెల్ సిఇఓ కె. ప్రభాకరరావు, డిఎస్ డిఓ అజీజ్, తహసిల్దార్ గాయత్రి, వివిధ శాఖల అధికారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలు అందరికీ ఆదర్శం

**మంత్రి సారధి**

**ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి,**



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో ఆర్టిసి బస్టాండ్ సమీపంలో మాజీ ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సారధి మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా సేవలందించి వ్యవసాయ, కార్మిక, రక్షణ శాఖల్లో కీలక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడని తెలిపారు. కార్మికులకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయడంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. అస్పృశ్యతను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి, బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిగా నిలిచిన ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దళితులు విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎదిగినప్పుడే ఆయన ఆశయాలు నెరవేరుతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం బడుగు వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఘనంగా రథసప్తమి ఉత్సవాలు

**స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన-- మంత్రి సారధి**

**ఆలయ అభివృద్ధికి 15 కోట్లతో ప్రత్యేక ప్రణాళిక**



**ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి రథసప్తమి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు మేళతాళాల మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆగిరిపల్లి స్వామి సన్నిధిని రానున్న మూడేళ్లలో సుమారు రూ.15 కోట్లతో అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే రూ.3.50 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణం జరుగుతోందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం విశ్రాంతి భవనాలు, భోజనశాలలు, గెస్ట్ రూములు నిర్మించి ఆలయాన్ని టెంపుల్ టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అలాగే గ్రామంలో కల్వర్టులు, సీసీ రోడ్లు, పక్కా ఇళ్ల నిర్మాణం చేపడతామని, అర్హులందరికీ ఇళ్లు, పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ సుభిక్షం, శాంతి, అభివృద్ధి కలగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ పి యెన్ వి ప్రసాద్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, పామర్తి నరసింహారావు, పొన్నం లక్ష్మణరావు, మదుపల్లి గోపాల్, వై ప్రణీత్ మరియు కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూజివీడు గ్రామీణ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వయంగా పర్యవేక్షించారు. డాక్టర్ జగన్మోహన్రావు ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు.



## అటవీ ప్రాంతంలో అక్రమసార స్థావరాలపై పోలీసులు దాడి

**ప్రజా భూమి కుక్కునూరు**



పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు మరియు కుక్కునూరు సిఐ ఎం రమేష్ ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజామున కుక్కునూరు పోలీసులు చర్చ్ ఆపరేషన్ నిర్వహించారు కుక్కునూరు మండల పరిధిలో గల రాయిగూడెం కివ్వక గ్రామ పరిధి అటవీ ప్రాంతంలో రహస్యంగా సారాబట్టీలు నిర్వహిస్తున్నారు అనే సమాచారం మేరకు కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు .ఈ దాడిలో సుమారు 1200 లీటర్ల సారా ఊటను పోలీసులు గుర్తించి సంఘటన స్థలంలోని దాన్ని పారబోసి ధ్వంసం చేశారు సారా తయారీకి ఉపయోగిస్తున్న పెద్ద పాత్రలు డ్రమ్ములు మరియు ఇతర పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ బట్టీలు ఎవరికి సంబంధించినవి అంశంపై పోలీసుల ఆరాతీస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నిందితులను గుర్తించి వారిపై కఠినమైన సెక్షన్స్ కింద కేసులు నమోదు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు అక్రమసార తయారీ రవాణా లేదా విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజారెడ్డి హెచ్చరించారు గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు గాని డయల్ 112 కు సమాచారం తెరపాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు ఈ దాడిలో కుక్కునూరు పోలీస్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు

## ఉత్తమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి ఓటు ఆయుధం

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**




ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు చాలా కీలక మైనదని 18 సంవత్సరాలు దాటిన యువత ఓటర్ల గా నమోదు చేయించుకుని తమ ఓటు హక్కు వినియోగించుకోవటం ద్వారా ఉత్తమ ప్రభుత్వాలను ఎన్నుకోవాలి అని తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య పేర్కొన్నారు. 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఎన్నికల సంఘం సూచనల ప్రకారం నిర్వహించు కోవటం లో భాగంగా తాళ్లపూడి లో కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం 2011 నుంచి జరిగుతోందని, దీన్ని పురస్కరించుకుని కాలేజి, స్కూల్ లో విద్యార్థులకు వ్యాసరచన క్విజ్, వక్రుత్వపు పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న వారితో సహా 35 మందికి సర్టిఫికెట్స్ బహుమతులు అందించారు. ఈ కార్యాక్రమాన్ని నిర్వహించిన మండల ఏ.ఎస్.ఓ నాయుడు మాట్లాడుతూసీనియర్ సిటిజన్స్ 6 గురికి సన్మానం చేశారు.

## ఉత్తమ ఎన్నికల అధికారిగా రామకృష్ణ

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



తాళ్లపూడి మండలం తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కైగాల రామకృష్ణ ఎన్నికల విధుల్లో ఉత్తమ సేవా అవార్డును జిల్లా ఇంచార్జి కలెక్టర్ మెగా స్వరూప్ ద్వారా అందుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 ను పురస్కరించు కొని జిల్లాస్థాయి లో ఉత్తమ ఎలక్షన్ సూపర్వైజర్ గా కె.వి.వి. రామకృష్ణ (సీనియర్ అసిస్టెంట్) ఎంపిక అయ్యారు. ఈ మేరకు 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భన్గా జిల్లా కేంద్రం లో తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్ చేతులు మీదుగా అవార్డ్ ను అందుకున్నారు. రామకృష్ణకు ఈ సందర్భం లో పలువురు అభినందించారు.

## బి జె పి ఆధ్వర్యంలో సమరసత సమావేశం లో ధర్మ నిధి ఆవిష్కరణ

**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



సమరసత సేవా ఫౌండేషన్ (ఎస్ ఎస్ ఎఫ్ ) కాకినాడ జిల్లా సమావేశం కత్తిపూడిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి చిలుకూరి రాంకుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ధర్మ నిధి లిఫ్లెట్?ను అధికారికంగా ఆవిష్కరించి, హిందూ ధార్మిక కార్యక్రమాలు, గుడి నిర్మాణాలు, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు ధర్మ నిధి కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఎస్ ఎస్ ఎఫ్ కార్యకర్తలతో సమావేశమై, సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు, ధార్మిక కార్యక్రమాలు, హిందూత్వ పరిరక్షణ, ధార్మిక సమాజ నిర్మాణం, గుడి నిర్మాణాలు, సమాజంలో సమరసత యొక్క అవసరం, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. హిందూ విలువలు, సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుతూ ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగాలని ఆయన పిలుపు నిచ్చారు.

## ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తాం

**– ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే ఆనందరావు భరోసా!**

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి,**



ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా ఎమ్మెల్యే ఆనందరావు హౌసింగ్ బోర్డు కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ ప్రజాదర్బార్?లో ప్రజలు తమ వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై మొత్తం 96 అర్జీలను ఎమ్మెల్యే కి స్వయంగా అందజేశారు.వీటిలో ప్రధానంగా పింఛన్లు,రేషన్ కార్డుల మంజూరు. డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యలు, ఇళ్ల స్థలాలు మరియు హౌసింగ్ సమస్యలు, విద్యుత్ మరియు మౌలిక సదుపాయాల కల్పనపై మరియు ఇందుపల్లిలో నూతనంగా నిర్మించే 216–ఈ హైవే వల్ల ఇందుపల్లి గ్రామంలో చాలామంది ఇల్లు కోల్పోతున్నారని హైవే రూటు మార్చవలసిందిగా పలు అర్చీలు ఎమ్మెల్యేకి సమర్పించి ఉన్నారు,ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే ఆనందరావు, ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ."ప్రజా సమస్యల పరిష్కారమే మా కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత. అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులకు పంపి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేరుగా వచ్చి నన్ను కలవవచ్చు" అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉభయ గోదావరి వెయిట్ లిఫ్టింగ్ విజేతలు వీరే

**రామచంద్రపురం , ప్రజా భూమిప్రతినిధి.**

హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ అమలాపురం వారి నిర్వహణలో ఏర్పాటు చేసిన తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మాస్టర్స్ కేటగిరీ నుండి రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామం స్థానిక వాయుపుత్ర వ్యాయామ కళాశాలకు చెందిన జి .వీరభద్రరావు ప్రధమ స్థానంలో నిలవగా, బీహెచ్ విజయకుమార్ ద్వితీయ స్థానం, డి. నాగేశ్వరరావు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు, కోచ్ తోట సురేష్ కుమార్ లకు వైస్ ఎంపీపీ శాఖ చంద్రశేఖర్ ( బాబీ ), బి ఆర్ కె నాగేశ్వరరావు,పొట్టిపోతుల చలపతి, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. అలాగే సీనియర్ ఓపెన్ కేటగిరి నుండి లిఫ్ట్నెస్ క్లబ్ రామచంద్రపురం చెందిన ఎస్ సాయి కృష్ణ వీర్ 120 కేజీల కేటగిరిలో ప్రథమ స్థానంలో నిలవగా, 83 కేజీల కేటగిరీలో ఎం స్వామి ద్వితీయ స్థానం, 74 కేజీల కేటగిరిలో బి శ్రీ మనోజ్ తృతీయ స్థానం, సబ్ జూనియర్ 66 కేజీల కేటగిరిలో ఎం అభిరామ్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు, కోచ్ పి జోసెఫ్ లకు ఈసంధర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు.



## అభివృద్ధి పనులు ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు బోస్.

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి**





రామచంద్రపురం మండలం కందులపాలెం శివారు, గొల్లల చెరువులో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎం.పి నిధుల నుండి 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన డ్రైనేజీ, స్మశాన వాటికలను ఆదివారం రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్, ఎంపీపీ అంబటి భవాని, రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ బత్తుల అచ్యుత వేణి, గ్రామ సర్పంచ్ పెంకే కృష్ణవేణి, వైట్ల హరికిషన్, వైకాపా నాయకులు పెమ్మిరెడ్డి మురళి, వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం మాఫియా డాన్ జోగు రమేష్

**దోచుకో... దాచుకో... ఇదే వైసిపి నినాదం.**

**కులం కార్డు ఇప్పుడు గుర్తొచ్చిందా.**

**మీడియా సమావేశంలో మాజీ మంత్రి జోగు రమేష్ పై మంత్రి సుభాష్ ఫైర్.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



అక్రమ మద్యం తయారుచేసి కూటమి ప్రభుత్వంపై అస్థిరత సృష్టించాలని మాజీ మంత్రి జోగు రమేష్ చేసిన కుట్ర, పాపం తిరిగి తనకే చుట్టుకుని జైలు పాలయ్యారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. ఆదివారం సాయంత్రం రామచంద్రపురంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన వీడియోతో మాట్లాడారు.వైసీపీ హయాంలో అమలైన లిక్కర్ విధానం కాదని అది ఒక దోపిడీ విధానమని ఒక మాఫియా వ్యవస్థ అని సుభాష్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. అక్రమ మద్యం తయారు చేసే ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రజేసి జైలుకు వెళ్లాడని, తాను ఫైవ్ స్టార్ హోటల్ కెళ్లినట్లు జైల్లో దోమలు, నిద్ర లేదంటూ హాస్యాస్పదంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. దేవుని ఆలయంలో ప్రమాణం చేసేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ రావాలని పిలవడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. నిన్ను జైలుకు పంపింది అక్రమమద్యం కేసులో అధికారులని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కు సంబంధం ఏంటని ప్రశ్నించారు. అప్పట్లో మంత్రి పదవి కోసం, జగన్ దృష్టిలో పడటం కోసం జోగు రమేష్ చేసిన అక్రమాలు ప్రజలకు తెలుసు అన్నారు. గుంటూరులో అమర్నాథ్ అనే బీసీ యువకుడు చనిపోతే అప్పుడు ఏమయ్యారు ఇప్పుడు కులం గుర్తుకు వచ్చిందా కులాలకు మీరేం చేశారో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.తక్కువ ధర మద్యం పేరుతో నాణ్యతలేని జె బ్రాండ్ లిక్కర్?ను ప్రజలపై రుద్ది, మరోవైపు వైసీపీ పెద్దలు మాత్రం కోట్లకు పడగలెత్తారని మండిపడ్డారు.లిక్కర్ స్కాంపై మాట్లాడే నైతిక హక్కు జోగి రమేష్?కు లేదని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.ప్రశ్నలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.

**వైసీపీ పాలన అవినీతి బ్రాండ్**:వైసీపీ అంటేనే స్కాంల పుట్ట, అవినీతి బ్రాండ్" అని మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాం ఒక్కటే కాదు, ఇసుక, మద్యం, భూములు, గనులు అన్నీ దోచుకున్న పాలన వైసీపీదన్నారు. అగ్రిగోల్డ్ భూములు కూడా స్కాం చేశారన్నారు. దేవుని విషయంలో కూడా రాజకీయాలు చేస్తూ, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు జోగు రమేష్ మాట్లాడుతున్నారని సిగ్గు లేదా అని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతికి నో ఛాన్స్, అక్రమాలకు నో మాఫీ అన్న విధానంతో ముందుకెళ్తోందని, వైసీపీ హయాంలో జరిగిన ప్రతి అక్రమం తవ్వి బయటకు తీస్తామని మంత్రి స్పష్టం చేశారు.పాపం పండితే శిక్ష తప్పదు చట్టం తన పని తను చేసుకుంటుంది అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తుతో చెలగాటమాడిన వైసీపీ నాయకులు చట్టం ముందు తలవంచక తప్పదని మంత్రి సుభాష్ హెచ్చరించారు.

## మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావుని పరామర్శించిన సర్పంచులు,

**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి,**



ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని రావుల పాలెం స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీమంత్రి గొల్లపల్లి సూర్యరావును ఆదివారం పలువురు నాయకులు సర్పంచ్ లు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఉప్పలగుప్తం మండల సర్పంచులు సమైఖ్య అధ్యక్షులు కడిమి చిన్నవరాజు, మునిపల్లె సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, మాజీ సర్పంచ్ నిమ్మకాయల నాగేంద్ర ప్రసాద్, కోనసీమ న్యూప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బి ఎ జె డబ్ల్యు ఆర్ బాబు, విశ్రాంత ఇ ఒ గెడ్డం సుబ్బారావు వైసిపి నాయకులు నడింపల్లి సుబ్బరాజు సూర్య రావును పరామర్శించిన వారిలో వున్నారు,

## జగ్గిరెడ్డిపై గుత్తుల సాయి ధ్వజం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి,**




ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై జిల్లా వైసీపీ అధ్యక్షుడు చర్ల జగ్గిరెడ్డి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఆదివారం సాయంత్రం అమలాపురంలో జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు నివాసంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి వైఎస్సార్సీపీ తీరుపై నిప్పులు చెరిగారు, అధికార దుర్వినియోగం గురించి జగ్గిరెడ్డి నీవు మాట్లాడుతున్నావా?" అంటూ గుత్తుల సాయి ప్రశ్నించారు. గత ఐదేళ్ల పాలనలో పోలీసులను అడ్డం పెట్టుకుని టీడీపీ కార్యకర్తలను వేధించిన చరిత్ర మీది కాదా అని నినిలదీశారూ అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అత్యంత అద్భుతంగా నిర్వహించారని,అది చూడలేకనే బొమ్మి ఇజ్రాయల్ వంటి వారు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. మీ నాయకులు ఏనాడైనా ప్రజల కోసం ఇలాంటి ఉత్సవాలు చేశారా? అని సవాల్ విసిరారు.నిబంధనల పాలన ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చట్టప్రకారం పని చేస్తోందని,తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటే వాటిని అక్రమ కేసులు అనడం హాస్యా స్పదమని పేర్కొన్నారు. అభివృద్ధి: జిల్లా అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు జగ్గిరెడ్డికి లేదని, కూటమి ప్రభుత్వంలోనే కోనసీమకు నిధులు, తగిన గుర్తింపు దక్కుతు న్నాయని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి కీలక నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు యాళ్ల దొరబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్. చెల్లి అశోక్,తాడి నరసింహా రావు, వాసంశెట్టి చినబాబు, మోకా వెంకట సుబ్బారావు, తిక్కిరెడ్డి నేతాజీ, సుదా చిన్నా, చిల్లా పురుషోత్తం, బోనం సత్తిబాబు, ఏడిద శ్రీను,అబ్బిరెడ్డి చంటి, బొర్రా చిట్టిబాబు, చిక్కాల రాంబాబు, కొప్పుల నాగ మానస, తిక్కా ప్రసాద్, మద్దాల నాగ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జాతీయ ఓటర్ల దినోత్సవం.

**ప్రధాన రహదారి మీదుగా సైకిల్ ర్యాలీ.**

**మానవహారం ఓటర్లుచే ప్రతిజ్ఞ.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



16 వ జాతీయ ఓటర్ల దినోత్సవ పురస్కరించుకుని అదికారులు, ఓటర్లు రామచంద్రపురం పట్టణంలో అట్టహాసంగా నిర్వహించారు.ఈమేరకు ఆదివారం రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలో గల మున్సిపాలిటీ , మండలాల పరిధిలో ఉన్న ఓటర్లను చైతన్యపరిచే నినాదాలుతో మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ఆర్డీఓ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేయించారు . అనంతరం ఆర్డీవో కార్యాలయం నందు ఓటు యొక్క విలువను, ప్రాముఖ్యతను తెలియజేసారు. అనంతరం నియోజకవర్గం పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బూత్ లెవల్ అధికారులకు జాతీయ ఓటర్ల నోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం అందజేసిన ప్రశంసాపత్రాలు అందజేశారు.అలాగే స్థానిక విద్యా సంస్థల్లో విద్యార్థులకు రంగవల్లి, వ్యాసరచన, తదితర కాంపిటీషన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు తోపాటు రాష్ట్ర ఎన్నికల సంఘం అందజేసిన ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఓటరు నమోదు అధికారిణి దేవరకొండ అఖిల,రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం, సహాయ ఓటర్ నమోదు అధికారులు ,తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్, బిఎల్వోలు, ఓటర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రథ సప్తమి సందర్భంగా రథోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



రథ సప్తమి సందర్భంగా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో ప్రత్యేక పూజలు జరిగాయి. మాఘ మాసం లో జరిగే సౌరయాగం, సూర్య నమస్కారాల్లో భాగంగా రథ సప్తమి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రక్కిలంక, తాళ్లపూడి గ్రామాల్లో రథోత్సవం జరిగింది. అర్చక ప్రముఖులు కౌతవరపు విశ్వనాథ శర్మ అద్వర్యం లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

## వినియోగదారులకు సంతృప్తికర సేవలందిస్తున్న రత్న సాయి

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



వినియోగదారులకి సంతృప్తి కరమైన సేవలు అందిస్తే ఆ వ్యాపార సంస్థకు మరింత ఆదరణ పెరుగుతుందని పలువురు పేర్కొన్నారు. తాళ్లపూడి లో గల రత్న సాయి మొబైల్ షాప్ లో సంక్రాంతి సందర్భన్గా అమ్మకాల పై కొన్ని రాయితీలు కల్పించి డ్రా పెట్టారు. 20 సంవత్సరాలుగా వినియోగ దారుల ఆదరణ తో నడుస్తున్న ఈ షాప్ అద్వర్యం లో లక్కీ డ్రా తీసి బహుమతులను అందించారు. సింహాద్రి జనార్దన్ రావు, నామన పరమేశ్వరరావు, ఎస్సై రామకృష్ణ, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు అప్పన రాజా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందించారు.

## ఓటరు దినోత్సవం ఎక్కడ ..?

**ప్రజా ప్రతినిధులకు గాని గ్రామ పెద్దలకు గాని సమాచారం లేదు..**

**మండలంలో అధికారులు ఉన్నారా లేదా..**

**ప్రజాభూమి ప్రతినిధి కూనవరం..**

మండలంలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించాలి కానీ మండలంలో ఎక్కడ నిర్వహించారు అనేదానికి అటు ప్రజాప్రతినిధులకు ఇటు మీడియా మిత్రులకు ప్రజలకు పార్టీ నాయకులకు సమాచారం ఏమీ లేదు కనీసం వారు నిర్వహించినట్టు సోషల్ మీడియాలో కూడా ఎక్కడ సమాచారం లేదు అసలు మండలంలో ఏ శాఖ ఆధ్వర్యంలో ఈ ఓటర్ జాబితా నమోదు జరుగుతుందో కూడా కొంతమందికి తెలియకపోవటం ఎవరు నిర్వహిస్తారు అనేది కూడా తెలియకపోవటం ఆశ్చర్యం మండలంలో ఎక్కడ ఒక్కచోట కూడా కనీసం మండల కేంద్రంలో కూడా తాసిల్దార్ కార్యాలయంలో కూడా నిర్వహించాల్సిన కార్యక్రమం ఎక్కడ నిర్వహించలేదు కానీ అధికారులు ఏదో తూతూ మంత్రంగా తమ కార్యాలయంలో ఉన్న శాఖ సిబ్బందితో జరిపినట్టు తెలుస్తుంది కానీ అది వాస్తవమా అవాస్తవమా అనేది మాత్రం తెలియటం లేదు దీనిపై ఉన్నతాధికారులు శ్రద్ధ పెట్టి ప్రజల్లో ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ప్రజలకు తెలిసే విధంగా ఓటరు యొక్క విలువను రానున్న యువతకి అర్థమయ్యే విధంగా తెలియజేసే విధంగా ఉండాలని అధికారులకు తెలియజేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏలేశ్వరం పంచాయతీ కార్యాలయంలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవం

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**




16వ భారత జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మన ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయంలో ముగ్గుల పోటీ నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం జరిగినది మరియు సీనియర్ సిటిజన్ ఓటర్లను ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ మరియు సహాయ ఓటర్ నమోదు అధికారి పి సూర్య ప్రకాష్ రావు మరియు మేనేజర్ జ్ఞాన ప్రకాష్ రావు సీనియర్ అసిస్టెంట్ శేష మండల రెవెన్యూ ఆర్ఐ పొన్నాలు బిఎల్వోలు ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్లు మెప్మా సిబ్బంది నగర పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది అనంతరం ర్యాలీగా ఏలేశ్వరం నగర పంచాయతీ తెలియజేసి అనంతరం అక్కడ ఓటర్ల ప్రతిజ్ఞ చేయడం జరిగినదిద.

## భారత దేశ పురోగతిలో ఆర్యవైశ్యులదే కీలక పాత్ర..

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల**

**ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా వాగు రాజేష్**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



భారత దేశపు అభివృద్ధిలో ఆర్యవైశ్యులదే కీలకపాత్రని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. ఆదివారం ఏలేశ్వరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే వరుపుల మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో వైశ్య కులానికి చెందిన మహాత్మ గాంధీ కీలకపాత్ర పోషించారని , ఆంధ్ర రాష్ట్ర అవతరణలో కూడా ఇదే కులానికి చెందిన పొట్టి శ్రీరాములు కీలక పాత్రను పోషించారని ఇలా ఎంతోమంది ఆర్యవైశ్య నాయకులు తమ జీవితాలను త్యాగం చేసిన వారిలో ఆర్యవైశ్యులు కీర్తిని ఆమె జ్ఞాపకం చేసుకున్నారు . ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వాగు గున్న బాబు కాకినాడ జిల్లా అధ్యక్షులు పులవర్తి కుమార్, ఉభయ గోదావరి జిల్లాల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గొల్లపూడి త్రిమూర్తులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ఎంపికైన వాగు రాజేష్ సేవలను ప్రశంసించారు. అలాగే స్థానికంగా అసంపూర్ణంగా ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపాన్ని పునర్ నిర్మించేందుకు ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని ఎమ్మెల్యేని కోరారు. కాగా ఆమె దీనిపై స్పందిస్తూ శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా రాతికింద సతీష్, కోశాధికారిగా పులవర్తి శ్రీనివాస్ లు ఎంపికయ్యారు వీరిని రాష్ట్ర అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, టౌన్ అధ్యక్షులు మూది నారాయణస్వామి, మండల ఉపాధ్యక్షులు చిక్కాల లక్ష్మణరావు రాజ్యలక్ష్మి ,ఆర్యవైశ్య పెద్దలు ఊర కృష్ణ, వాగు గున్నం రాజు,దేవకి రాంబాబు,పూర నానాజీ, అనంతపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఓటరు ఓటు హక్కు వినియోగించు కోవాలి

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులను నిర్దేశించేది ఓటరే, అభివృద్ధి వైపు పయనించాలన్నా సరైన పాలకులను ఎన్నుకోవాలన్నా, ఓటరు చేతిలోనే ఉందనీ, స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రలోభాలకు గురికాకుండా ప్రతీ ఓటరు ఓటు హక్కు వినియోగించు కుంటే దేశ భవిష్యత్తు నిర్దేశించే అస్త్రం అవుతుందనీ, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వడ్డీగూడెం గ్రామం లో విఆర్వో భవాని స్తానిక నాయకులు కొత్త ఓటర్ల జాబితా ప్రణాళికకు, గ్రామస్తులు నుండి దరఖాస్తులు సేకరించటం, ఓటర్స్ మాపింగ్ చేయించుట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకుంటామని, ప్రతి సంవత్సరం ఈ రోజున ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందనీ, ఓటు లాంటిది ఇంకొకటి లేదనీ, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే నినాదంతో ఈ ఏడాది జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తోందనీ ప్రతీ ఓటరు తమ ఓటుహక్కును వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దార్ధ, టీడీపీ సీనియర్ నాయకులు పట్టి శంకర్ రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి సూర్య నమస్కారాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు సూర్యప్రభ వాహనంపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే ఆలయ ధర్మకర్తలు చెల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండ్యాల భవాని, చలుమూరు రాంబాబు, గంగవరపు పద్మావతి, వాడపల్లి సుందర శేషావతారం, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామి వారి ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని భక్తి పారవశ్యంతో స్వామి వారిని దర్శించుకుని తరించారు. రథసప్తమి సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల జయజయధ్వానాలతో మార్మోగాయి. ఈ సందర్భంగా ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

## అమలాపురం లో భారీ సైకిల్ ర్యాలీలో అధికారులు

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి ,**



నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా అమలాపురంలో చేపట్టిన భారీ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిషాంతీ, ఎస్పీ రాహుల్ మీనా, డిఆర్ఓ మాధవి, డి.ఎస్పీ. ప్రసాద్, సేవారత్న కరాటం ప్రవీణ్, శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. మనోహర్, డా.రాయుడు శ్రీరామ చంద్రమూర్తి,తహసీల్దార్ వాసా దివాకర్ ,సంసౌన్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.నరసింహారావు, వై.వరప్రసాద్, జాన్ పాల్,వెంకట్, కల్వకోను ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ బూత్ లెవెల్ ఆఫీసర్స్ కి ప్రసంసా పత్రాలు అందచేసిన కలెక్టర్ అర్. మహేష్ కుమార్

**మలికిపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



డా. బి. అర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో ఓటర్ నమోదు చనిపోయిన వారి జాబితా మరియు తొలగింపు ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలు మండలాలకు చెందిన బూత్ లెవెల్ అధికారులకు కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ యొక్క ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో మలికిపురం మండలానికి చెందిన వీఆర్వో ఎరుబండి రమేష్, రాజోలు మండలానికి చెందిన కుడుపూడి పవన్, వీరితోపాటు పలువురు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## మౌలిక వసతులు కల్పనతో అభివృద్ధి పరుగులు.

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



ఆలమూరు – కూటమి ప్రభుత్వంలో పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పన వేగంగా జరుగుతుందని, దానితో గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆదివారం ఆలమూరు మండలంలో ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం, రహదారి మరమ్మత్తు పనుల ప్రారంభం కార్యక్రమాల్లో ఆయన కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. మొదటగా చొప్పెల్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. అనంతరం రూ.35లక్షల నిధులతో చేపట్టిన సంధిపూడి – వెదురుమూడి ఆర్ అండ్ బి రహదారి మరమ్మత్తు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం రూ.30లక్షలతో చేపట్టనున్న చింతలూరు ప్రధాన రహదారి మరమత్తు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించిన కలెక్టర్ అర్. మహేష్ కుమార్

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



ప్రజాస్వామ్య విశిష్టతను పెంపొందించే చర్యల్లో భాగంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ నందు 16 వ జాతీ య ఓటర్ల దినోత్సవ వేడుకలను జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించారు. తొలుత గా పేరూరు నుండి కలెక్టరేట్ వరకు సండే సన్ రైజ్ సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డిఆర్ఓ కె మాధవిలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యంలో పౌరుల పాత్రను హైలైట్ చేస్తూ ఈ దినోత్సవం ఎన్నికల కమిషన్ స్థాపన రోజును పురస్కరించు ముఖ్యంగా కొత్త ఓటర్లకు అవగాహన కల్పించేందుకు నిర్వహి స్తారన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్లకు పిలిపించి వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరోధించాలనే కోరకు చర్యలు తీసుకోవడం జరిగింది.రౌడీ షీటర్లు పాత నేర చరిత్రను విడిచిపెట్టి, మంచి జీవనం గడిపేలా వారికి మార్గనిర్దేశం చేసారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా హెచ్చరించడం జరిగింది.నేరాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవనోపాధిని ఎంచుకోవాలని వారికి సూచించారు.ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ, "జిల్లాలో ఎలాంటి అసాంఘిక శక్తులు, రౌడీయిజం, గూండాయిజంలకు తావు లేకుండా చూస్తాము. నేరాలకు పాల్పడే వారిపై, పాత నేరాలను పునరావృతం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోము. ఈ కౌన్సిలింగ్ ద్వారా వారు తమ ప్రవర్తనను మార్చుకుంటారని ఆశిస్తున్నాము," అని తెలిపారు.

## వాడపల్లిలో శ్రీనివాస శరణాగత దీక్ష ప్రారంభం

**గోవింద మాలధారణ చేసిన భక్తులు.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మాఘశుద్ధ సప్తమి సందర్భంగా భక్తులు శ్రీనివాస శరణాగత దీక్షను భక్తిశ్రద్ధలతో ఆదివారం ప్రారంభించారు. గోవింద నామస్మరణతో గోవింద మాలలు ధరించి భక్తులు దీక్షాదారులుగా మారారు. ఈ శ్రీనివాస శరణాగత దీక్ష అర్ధ మండల దీక్షగా నిర్వహించబడుతున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. నేటి నుంచి వచ్చేనెల 16వ తేదీ వరకు, మాఘ బహుళ చతుర్దశి రోజున పూర్ణాహుతితో ఈ దీక్ష పూర్తి కానుంది. ఈ కాలవ్యవధిలో దీక్షాదారులు నియమ నిష్ఠలతో దీక్షను కొనసాగిస్తారు. ఈ సందర్భంగా శ్రీనివాస శరణాగత దీక్షను చేపట్టిన గోవింద మాలధారులను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు అభినందించారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**ప్రజాభూమి, వేంపల్లె**




ఆర్జీయూకేటీ ఆర్కేవ్యాలీ క్యాంపస్లో ఆదివారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 3,9,12 మరియు 14 ల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, యూనిట్ ప్రోగ్రామ్ అధికారులు, వాలంటీర్లు ఆర్కే వ్యాలీ క్యాంపస్ లో ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేపట్టారు. అనంతరం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ మీ ఓటు– మీ వజ్రాయుధం, ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి, అదేవిధంగా జరిగే అన్ని ఎన్నికల్లో తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుని సరైన నాయకులను ఎన్నుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దీప్తి, యూనిట్ 3,9,12 మరియు 14 ల ప్రోగ్రాం అధికారులు అనిత, పవన్ కుమార్, అరుణ్ కుమార్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## హిందువులు దేశభక్తి దైవభక్తి కలిగి ఉండాలి

**గడపలోనే కులం గడప దాటితే హిందువులం**

**హిందూ చైతన్య వేదిక ప్రాంత సహా సంయోజక్ బండి బాలాజీ**

**ప్రజా భూమి బ్యూరో లకిరెడ్డిపల్లి**



హిందువులు దేశభక్తి దైవభక్తి కలిగి ఉండాలి అంతేకాదు గడపలో కులం గడప దాటితే హిందువులం అనే మాట మరిచిపోకూడదని హిందూ చైతన్య వేదిక ప్రాంత సహాయ సంయోజక్ బండి బాలాజీ పేర్కొన్నారు. కార్యక్రమం భాగంగా ఆదివారం స్థానిక పిసిఆర్ కళ్యాణమండపంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ముందుగా శ్రీ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు శివతాండవం భగవద్గీత శ్లోకాలు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు అనంతరం బండి బాలాజీ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటికీ హిందువులలో ఐక్యత లేదన్నారు 1,20,000 మంది స్వాతంత్రము ముందు బ్రిటిష్ వారి చేతులతో ప్రాణాలు అర్పించారన్నారు ఇప్పటికీ 115 దేశాలలో స్వయం సేవక్ సంఘటన సంఘంతో హిందూ దైవత్వాన్ని పెంపొందించుకుంటున్నామని ఆయన తెలియజేశారు భారతదేశానికి ఆపద వచ్చినప్పుడు ఏ దేశము మన మనకు సహాయం చేయలేదు భారతదేశ అన్ని దేశాలకు సహాయం చేసింది మన దేశంలో హిందూ ధర్మాన్ని పరిరక్షణ కోసం ఎంతో మంది మహానుభావులు ఆర్ఎస్ఎస్ ద్వారా హిందుత్వాన్ని కాపాడుతున్నారు 1947 ముందు బ్రిటిష్ వారు హిందూ జాతిని అనగా తొక్కాలని ఎన్నో హింసలు చేశారని గుర్తు చేశారు అప్పట్లో హిందూ ముస్లిం ఘర్షణలోఅప్పటిలో 5800 దేవాలయాలు భూస్థాపం చేశారు 10 వేల దేవాలయాలు పాక్షికంగా కూల్చారు 3000 దేవాలయాలలో విగ్రహాలను ధ్వంసం చేశారు అప్పటిలో భారతీయులు వందేమాతరం అన్నందుకు జైలుకు పంపించారు నాకెందుకు అనే భావనతో ముందుకెళితే భారతదేశం కూడా క్రైస్తవులు ముస్లింలు రాజ్యాలు అవుతాయని ప్రతి హిందువుడు ముందుకు కదరాలని ఆయన హితోపదించారు చిన్మయ నంద స్వామి మిషన్ సేవక్ సుజనా మాట్లాడుతూ పవిత్రమైన భారత దేశంలో మొత్తం హిందూ జాతి సంబంధించిన వారు దీంట్లో క్రైస్తవులు ముస్లింలు చేరి భారతీయులను తగ్గడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని హిందువులు కదం తొక్కి ఒక గుంపుగా కావాలని కోరుకుంటున్నామన్నారు అనంతరం 1990లో అయోధ్య కత్తి స్వాముల పాల్గొన్న మద్దిరేవుల సురేందర్ రెడ్డిని సన్మానించారు ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కడియాల వెంకటప్రసాద్ చిన్మయానంద మిషన్ ప్రముఖ దేవకి హిందూ సమ్మేళన కార్యనిర్వాహకులు సూర్యుడు నాయక్ నరసింహులు యనమల విశ్వనాథ్ వెంకటరమణ పృథ్వీరాజ్ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

## ఓటు వజ్రాయుధం

**18 సంవత్సరాల నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి**

**ప్రజా భూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లె**



ఓటు వజ్రాయుధం లాంటిదని 18 సంవత్సరాల నిండిన ప్రతి యువత ఓటు నమోదు చేసుకోవాలని తహసిల్దార్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం కస్తూర్బా గురుకుల పాఠశాల, బాలయోగి గురుకుల పాఠశాల విద్యార్థులు, ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మూడు రోడ్లు కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలంటే ఓటే ఒక ఆయుధమని ప్రతి ఒక్కరూ మంచికి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలన్నారు ఓటు ఒక రాజ్యాన్ని నిలబెడుతుందన్నారు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య ఎంఈఓ వెంకటసుబ్బయ్య ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ఆర్ఐ రాజేష్ ఏపీఎం నిరంజన్ పంచాయతీ సెక్రెటరీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఏలేశ్వరంలో ఘనంగా స్పార్క్ జీనో సమ్మిట్

**స్పార్క్ ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన సదస్సు**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదట సరిగా నిర్వహించబడిన ఎక్స్?ఇన్నో సమ్మిట్ (క్సిన్నో సుమ్మిట్ ), కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ), సైబర్ సెక్యూరిటీ, మరియు ఎంట్రప్రెన్యూర్?షిప్ అభివృద్ధి రంగాలపై దృష్టి సారిస్తూ నిలిచింది. ఈ సమ్మిట్?ను స్పార్క్ ఫౌండేషన్ (స్పార్క్ ) నిర్వహించగా, సహ–భాగస్వామిగా, గ్రోవ్ గ్రోత్ (గ్రూవ్ గ్రోత్ ), గూగుల్ జెమినీ (గూగుల్ జెమినీ ) టెక్నాలజీ భాగస్వామిగా వ్యవహరించాయి.ఈ కార్యక్రమాని కాకినాడ జిల్లా, ఏలేశ్వరంలో వేదిక ప్రయివేట్ హాల్ నదు నిర్వచించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జి జి యు చైర్మన్ సత్యనారాయణ రాజు, ఐఎఫ్?ఎస్ అధికారి శివకుమార్ గంగల్, మణిహంస పవర్ ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వెలగలవెంకట రెడ్డి , స్పార్క్ ఫౌండేషన్ చైర్మన్ సాయి సందీప్, సీఈఓ సాయి ప్రదీప్, గ్రోవ్ గ్రోత్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ మనోజ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పార్క్ ఫౌండేషన్ కీలక సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎం ఓ యు ఎస్ ) కుదుర్చుకుంది. గ్రోవ్ గ్రోత్, మణిహంస పవర్ ప్రాజెక్ట్స్, జి జి యు , మరియు ఏ ఎల్ ఐ ఫౌండేషన్ సంస్థలతో ఎం ఓ యు లు కుదిరి, భవిష్యత్తులో టెక్నాలజీ, ఆవిష్కరణ, స్టార్టప్ అభివృద్ధి, మరియు సామాజిక ప్రభావ కార్యక్రమాలు సంయుక్తంగా అమలు చేయాలని నిర్ణయించబడింది. ప్రజాపాలన మరియు ఆరోగ్యరంగంలో ఏఐ వినియోగం, ఎదుగుతున్న సైబర్ నేరాలు మరియు భద్రతా వ్యవస్థలు, అలాగే స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి వంటి అంశాలపై ఆధారిత సవాళ్లు నిర్వహించబడగా, పాల్గొన్న విద్యార్థులు బృందాలుగా పనిచేసి డిజిటల్ భద్రత, గ్రామీణ ఆవిష్కరణలు, మరియు విస్తరించగల వ్యాపార నమూనాలు పై సాంకేతిక పరిష్కారాలను ప్రతిపాదించారు.ఈ కార్యక్రమం ఏలేశ్వరం ప్రాంతంలో ఇప్పటివరకు నిర్వహించబడిన తొలి సాంకేతిక సమ్మిట్?గా చరిత్రలో నిలిచింది. వందలాది యువ వృత్తి నిపుణులు, విద్యార్థులు ఆవిష్కర్తలు ఈ సమ్మిట్?ను సందర్శించి, తమ ఉత్సాహభరితమైన పాల్గొనుటతో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘన విజయంగా మార్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు, సమ్మిట్?ను విజయవంతంగా నిర్వహించినందుకు స్పార్క్ ఫౌండేషన్ బృందాన్ని అభినందించి, ఈ తరహా వినూత్న కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని ప్రశంసలు వ్యక్తం చేశారు.

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందజేశాం..

**వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్**

**19 నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది.. మాసపల్లి సాయికుమార్**

**ప్రజాభూమి, ధర్మవరం**



ధర్మవరం పట్టణం 13వ వార్డు బ్రాహ్మణ వీధిలో ఆదివారం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలుతో శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ మాసపల్లి సాయికుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ ఇంచార్జ్ రాజశేఖర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు నీలూరి ప్రకాశ, వార్డు పరిశీలకులు మేడాపురం సూరి వార్డు కమిటీలు మరియు అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వైఎస్సార్సీపీ కమిటీలతో పాటు అనుబంధ యువజన, విద్యార్థి, మహిళ, మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ట్రేడ్ యూనియన్, సోషల్ మీడియా కమిటీలను గడువులోగా నియమించాలని తెలియజేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసేవాళ్లను గుర్తించి కమిటీల్లోకి తీసుకోవాలని సూచించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రచార ఆర్భాటానికి మాత్రమే పరిమితమైందని మండిపడ్డారు.19 నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారన్నారు. వైయస్సార్సీపి పార్టీ కార్యకర్తలు పార్టీకి అండగా ఉండాలని పార్టీ కోసం ధైర్యంగా పనిచేయాలని ఎవరైతే పార్టీ కోసం కష్టకాలంలో పార్టీ కోసం పని చేస్తారో వారికి పార్టీ అండగా ఉంటూ వారికి భవిష్యత్తులో మంచి జరుగుతుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, నీలూరు ప్రకాష్, మేడాపురం సూరి, ఆది శేఖర్ రెడ్డి, కృష్ణ, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుగా గర్వపడండి.. ఓటు వేసేందుకు సిద్ధంగా ఉండండి

**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి**

**ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్**

**ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం**



అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నా భారత్... నా ఓటు.. భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు అనే నినాదంతో.. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవము కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు మల్లికార్జున, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 సందర్భంగా ఆహుతులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాస్పెక్టివ్ ఓటర్ల ప్రతిజ్ఞతో ప్రారంభించారు. అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషన్, న్యూఢిల్లీ వారి డాక్యుమెంటరీ వీడియోను అందరూ తిలకించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 25వ తేదీన భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవము నిర్వహించడం జరుగుతోందన్నారు. భారత ఎన్నికల సంఘం నేటి దినాన ప్రారంభమైందని, దానిని పురస్కరించుకుని మనం ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, 17 సం.లు నిండిన ప్రాస్పెక్టివ్ వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటర్ తప్పక వినియోగించుకోవాలన్నారు. భారత ప్రజాస్వామ్యానికి ఓటు చాలా విలువైనదన్నారు. మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని, మన దేశంలో 96 కోట్లకుపైగా ప్రజలు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని, ఇంకనూ చాలా మంది ఓటరుగా నమోదు కావాల్సి ఉందని, 35 కోట్లు జనాభా ఉన్న యుఎస్ఏలో మన దేశం తర్వాత అత్యధికంగా ప్రజలు ఓటు హక్కు నమోదు చేసుకున్నారన్నారు. 1950 నుంచి ఎన్నో సవాళ్లు ఎదురైనా భారత ఎన్నికల కమీషన్ భారత దేశంలో ఎన్నికలను సజావుగా నిర్వహించడం జరిగిందని, ఎంతో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహిస్తోందన్నారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటింగ్ అనేది దేశ అభివృద్ధికి, పరిపాలనకు ఎంతో ముఖ్యమైనదని, ఓటు అనేది చాలా ప్రధానమని, దీని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ గురించి మనమందరం గర్వపడాలని, ఎన్నికల నిర్వహణకు ముందు, తర్వాత అనేక రకాల ప్రక్రియలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటు ముఖ్యమైనదని, ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరుగా ప్రతి ఒక్కరూ గర్వపడండి.. ఓటు వేసేందుకు సిద్ధంగా ఉండండని సూచించారు. ఓటరుగా నమోదు అయిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. డిఆర్ఓ మాట్లాడుతూ మనం అందరూ ఓటు వేయాలన్నారు. ఓటు హక్కు లేని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, నైతికతతో ఓటు వేయాలన్నారు. ఓటింగ్ లో యువత పూర్తిగా పాల్గొనాలని, ఓటుపై అందరికి అవగాహన కల్పించాలన్నారు. అంతకుముందు అందరి చేత ఓటర్ల దినోత్సవము ప్రతిజ్ఞను డిఆర్ఓ చేయించారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను ఇంచార్జి కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, తదితరులు సన్మానించారు. తదనంతరం మొదటిసారి ఓటు హక్కు వచ్చిన ఓటర్లకు ఎపిక్ కార్డులను పంపిణీ చేశారు. ఆ తరువాత జాతీయ ఓటర్ల దినోత్సవము సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఇతర పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న డిటీలు, సీనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఆర్ట్స్ కళాశాల సహ ప్రిన్సిపాల్ సహదేవుడు, తహసీల్దార్లు మోహన్ కుమార్, విజయకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బృంద, ఎన్నికల ఆపరేటర్ లు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లికి పూజలు

**ప్రజా భూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి**



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు రథసప్తమి సందర్భంగా అర్చకులు ఆదిమూలం రెడ్డి శేఖర్,ఆదిమూలం రామచంద్ర సూర్యునికి కర్పూర హారతి ఇచ్చి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు రథసప్తమి రోజున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా ముడుపులు చెల్లించారు లక్కిరెడ్డిపల్లిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం సర్వమంగళ దేవి రామలింగేశ్వర స్వామి ఆలయాలలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు

## కాలభైరవస్వామి ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

**ఆలయం వద్ద సూర్యుడు, రథం ముగ్గులు వేసిన భక్తులు**
**సూర్యభగవానునికి ప్రత్యేక పూజలు, పాలపొంగుల కార్యక్రమం**



**ప్రజా భూమి, ధర్మవరం**

ధర్మవరం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు వైభవంగా సాగాయి. పూజారి ధనుంజయ ఆచారి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సూర్యభగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం బయట, లోపల భక్తులు సూర్యుడు, రథంతో అందమైన ముగ్గులు వేశారు. ఆలయాన్ని పచ్చని తోరణాలతో అలంకరించారు. ఆలయం ముందే పాలపొంగుల కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పాత్రలోకి బియ్యం, నెయ్యి వేసి ఆదినారాయణుడిని స్మరించుకున్నారు. అనంతరం భైరవుని వద్ద సూర్య భగవానుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. మాఘ శుద్ధ సప్తమిని రథసప్తమిగా జరుపుకుంటామని ఈ సందర్భంగా పూజారి ధనుంజయఆచారి తెలిపారు. ఇది సూర్యుని జన్మదినంగా పరిగణించబడుతుందని.. ఈ రోజున సూర్యరథం ఉత్తర దిక్కుకు మళ్లుతుందని.. ఈ సమయంలో చేసే పూజలు విశేష ఫలాలను ఇస్తాయని భక్తుల విశ్వాసమన్నారు..





## రిషి విద్యాలయంలో సేవా భారతి సంస్థ ఆధ్వర్యంలో రథ సప్తమీ వేడుకలు



**ప్రజాభూమి, ధర్మవరం**

ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయం ప్రాంగణంలో సేవా భారతి సంస్థ సహకారంతో రథ సప్తమీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సేవా భారతి సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రథ సప్తమీ సందర్భంగా యోగ మాస్టర్ తిరుమలేష్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సూర్య దేవునికి సూర్య నమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. రథ సప్తమీ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం యోగ మాస్టర్ తిరుమలేష్ విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించి, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేశారు. సి ఏ ఓ రవీంద్ర మాట్లాడుతూ. యోగాభ్యాసం ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత కలుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సేవా భారతి తరపున విచ్చేసిన ఎస్. కిషోర్ సేవాని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. సమాజ సేవలో సేవా భారతి సంస్థ చేస్తున్న విశేష సేవలను వక్తలు ప్రశంసించారు. ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ.. విద్యతో పాటు ఆధ్యాత్మిక విలువలు, సేవా భావన విద్యార్థుల్లో పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, చివరగా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓటు హక్కు పై అవగాహన



**ప్రజాభూమి, ఎన్ పి కుంట**

స్థానిక కస్తూర్బా పాఠశాల యందు ఓటు హక్కు పై అవగాహన ఏర్పాటు చేశారు జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్, శ్రీ సత్య సాయి మరియు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కస్తూరిబా పాఠశాల లో 16 వజాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం, స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాత ఎన్నికలపై అవగాహన కల్పించడమైనది.ఈ కార్యక్రమంలో భాగంగా ఓటరు ప్రతిజ్ఞ చేయించడముతో పాటు, ఓటరు జాబితాలో పేరు నమోదు,సవరణ విధానాలపై వివరించడమైనది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ధర్మవరం ప్రాజెక్ట్ సిడిపిఓ అవినీతి పై సమగ్ర విచారణ నిర్వహించాలి.

**సిపిఐ నియోజవర్గ కార్యదర్శి ముసుగు మధు**

**ప్రజా భూమి, ధర్మవరం**



ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సిడిపిఓ అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని ఏఐటియుసి సిపిఐ నాయకులు సిడిపిఓ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ.. శ్రీ సత్య సాయి జిల్లాలోని ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారినిపై అవినీతి ఆరోపణలు తీవ్రస్థాయిలో వస్తున్నాయి అని, దీనిపైన జిల్లా కలెక్టర్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ , రాష్ట్ర ఐసిడిఎస్ కమిషనర్ స్పందించాలి అని తెలిపారు. ధర్మవరం ప్రాజెక్టులో అవినీతి తారాస్థాయికి చేరుతున్న ఏ ఒక్క అధికారి కూడా ఇంతవరకు విచారణ నిర్వహించకుండా చూసి చూడనట్లు ఏమీ పట్టనట్లు పై స్థాయి అధికారులు ప్రవర్తించడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వాలు పేద పిల్లల పౌష్టికాహారం కోసం వేల కోట్ల రూపాయలు నిధులు అంగన్వాడి సెంటర్లకు ప్రాజెక్టులకు సెక్టర్లకు ఇస్తున్నారని, దీనిని కొంతమంది సిడిపివోలు, సూపర్వైజర్లు అధికారులకు కుమ్మక్కై ప్రతి బిల్లులోను అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పెట్టుకుంటూ, అందరూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ పిల్లలకు రావలసినటువంటి పౌష్టికాహారం కానీ, సౌకర్యాలు కానీ ఏమాత్రం కూడా అందకుండా ఏమాత్రం కూడా ఇవ్వకుండా పెద్ద ఎత్తున నిధులు స్వాహా చేసుకుంటూ పోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అదే విధంగా అంగన్వాడి సెంటర్లకు రావలసినటువంటి కూరగాయలు గాని, ఇతర బిల్లులు గాని వారికి ఇవ్వకుండా కమిషన్ ఇవ్వాలని వేధిస్తూ వారిని కూడా ఇబ్బందులు గురి చేస్తున్నారు అని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు మరి అప్పులు చేసి కూడా కూరగాయలు కొనుగోలు చేసి అంగన్వాడి సెంటర్లు నడుపుతున్నారు అని, అంతేకాకుండా ఈ ప్రాజెక్టు పరిధిలో కొత్తగా పోస్టులకు చేరే వారి వద్ద నుంచి లక్షల రూపాయలు దండుకుంటూ, పోస్టులు కట్టబెట్టడం సమంజసమేనా అని నిలదీశారు. అంతేకాకుండా చనిపోయినటువంటి అంగన్వాడి టీచర్లకు , రిటైర్డ్ అయిన వారికి జీతాలు మంజూరు చేయడం విడ్డూరంగా ఉంది అని, అంతేకాకుండా కొన్ని సెంటర్లు ప్రభుత్వ భవనాలు ఉన్న, అద్దె భవనాల్లో ఉన్నట్టు చూపిస్తూ నెలనెలా తప్పుడు బిల్లులు పెట్టి అద్దె బిల్లులు కూడా కాజేస్తున్నారు అని ఆరోపించారు. అంతేకాకుండా ప్రాజెక్టు పరిధిలో సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తల పైన ఇష్టానుసారం మాట్లాడుతున్న సిడిపిఓ కి సర్వాధికారులు ఉన్నా ఆ సిబ్బందిని ఏమాత్రం కూడా మాట్లాడలేదు అని తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది పట్ల మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నటువంటి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. చర్యలు చేపట్ట లేకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, వేణుగోపాల్, నాగేంద్ర, ఏఐటియుసి జిల్లా నాయకులు కిరణ్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరమణస్వామి రథానికి ప్రత్యేక పూజలు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



పేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శాస్త్రోక్తంగా రథసప్తమి సందర్భంగా రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథాన్ని షెడ్? నుండి దేవాలయం వరకు తీసుకువచ్చి బ్రహ్మోత్సవాలకు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా స్వామి వారి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతి చేశారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగి వెంకటరమణస్వామి దేవాలయం ముందు నిలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్, కౌన్సిలర్ రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జేపీకే రాము, ఈఓ నరసింహమూర్తి, రథోత్సవ సేవకులు వైటిపి శ్రీనివాస్, రాయల్ గోపాల్, పాలెం శ్రీనివాస్, డీకే బాబు, దుర్గా నవీన్, నిమ్మకాయల రాము, బాలసుబ్రమణ్యం, సంధ్యా భారతి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నూతన జిల్లా కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించిన మంత్రి, ఎమ్మెల్యేలు

**ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం**



అనంతపురం నగరంలో కమ్మ భవన్ నందు జరిగిన టిడిపి నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ చౌదరితో పాటు పార్లమెంట్ కమిటీ సభ్యులతో మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి శ్రీ, పలు కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికై, ప్రమాణస్వీకారం చేసిన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదిక వద్దకు చేరుకున్న మంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం నూతనంగా ఏర్పాటైన అనంతపురం పార్లమెంట్ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఇతర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.



## అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**–ప్రత్యేక ఆర్ఎంసి ప్లాంట్ ఏర్పాటు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా మంజూరు చేయించిన రూ.92.5 కోట్ల అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు వీరయ్య, బాలాజీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆదివారం అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసేందుకు పట్టణంలోని ఆటోనగర్ లో ఆర్ఎంసి ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు రూ.92.50 కోట్లతో ఇప్పటికే అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రజలు ఎంత కాలంగా ఎదురుచూస్తున్న 70 అడుగుల రైల్వే రోడ్డుతో పాటు డిఎల్ రోడ్డు, 38 వార్డులలో కూడా రహదారులు, మురికి కాలువలు, కల్వర్టులు, సెంట్రల్ లైటింగ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ పనులు చేపట్టిన కేఎల్ఎస్ఆర్ సంస్థ శాసనసభ్యులు బాలకృష్ణ ఆదేశాల మేరకు మరింత వేగవంతం చేయడానికి ఆర్ఎంసి ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ప్రారంభం కావడంతో సిమెంట్ కాంక్రీటు మెటీరియల్ అంతా ఇక్కడే తయారు చేసుకుని ప్రత్యేక వాహనాల్లో ఆయా ప్రాంతాల్లో చేరుకొని రహదారి, కాలువ నిర్మాణాలు కోసం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రెండు, మూడు మాసాల్లో రైల్వే రోడ్డుతో పాటు మరింత వేగంగానే మిగిలిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఎస్.టి.పి అమృత్ 2.0 కింద రూ.108 కోట్లతో, రూ.28 కోట్లతో ఈఎల్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణాలు కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జు, పట్టణ టిడిపి అధ్యక్షులు వెంకటేష్, మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, డీఈలు మదన్ మోహన్, లోకేష్, ఏఈ లు జనార్ధన్, శంకర్, కౌన్సిలర్ రాఘవేంద్ర, పార్టీ నాయకులు మంగేష్, దుర్గా నవీన్, నిమ్మకాయల రాము, బాబురెడ్డి, ఆమీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం లో ఓటర్లే కీలకం

**–ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**




ప్రజాస్వామ్యంలో ఓటర్లు ఎంతో కీలకమని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం హిందూపురంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రాజెక్టర్ చేయించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ, ప్రజల చేతుల్లో ఓట్లు వజ్రాయుధం లాంటిదన్నారు. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటు హక్కు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం యొక్క ప్రధాన అంశం "నా భారతం -- నా ఓటు నినాదంగా చెప్పారు. "భారత ప్రజాస్వామ్యానికి పౌరుడు కేంద్రబిందువు" గా నిర్ణయించినట్లు తెలిపారు. కాగా కొత్తగా నమోదయిన యువ ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం, ప్రజాస్వామ్య అవగాహన కార్యక్రమాలు, ఓటర్ నమోదు ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం వంటి అంశాలను వివరించారు. నిర్వహించబడ్డాయి. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటరు కీలక పాత్ర పోషిస్తాడని తెలిపారు. యువత ఎక్కువ సంఖ్యలో ఓటరు జాబితాలో నమోదు కావాలని, స్వచ్ఛమైన మరియు సమగ్రమైన ఓటరు జాబితా కోసం ప్రజల సహకారం అవసరమని కోరారు. ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, దేశ భవిష్యత్తు నిర్మాణంలో చురుకైన భాగస్వామిగా మారాలని, ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, మండల రెవెన్యూ అధికారులతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## దూదేకుల చరిత్రలో కొత్త అధ్యాయం

**ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం**



దూదేకుల కుల చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం ఆవిర్భవించింది. ఇప్పటివరకు విడివిడిగా పనిచేస్తున్న అన్ని దూదేకుల కుల సంఘాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా, కుల సంక్షేమం మరియు ప్రభుత్వ హక్కుల సాధన లక్ష్యంగా ఒకే వేదికపై ఐక్యమయ్యాయి. ఈ ఐక్యతా సమావేశాన్ని అనంతపురం మాజీ జెడ్పీ చైర్మన్ చమన్ సాబ్ కుమారుడు టీడీపీ యువనాయకుడు నూర్బాష దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి డా. ఉమర్ ముక్తార్, ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆయనను రాష్ట్రవ్యాప్తంగా దూదేకుల సమాజానికి ఐకాన్?గా అన్ని సంఘాల నాయకులు కొనియాడారు. ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించబడిన అంశం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దూదేకుల జనాభా గణాంకాలు వాస్తవానికి భిన్నంగా ఉండడం. ప్రభుత్వం ఇప్పటివరకు దూదేకుల జనాభాను కేవలం 5 లక్షలుగా ప్రకటించగా, వాస్తవంగా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షలకుపైగా దూదేకులు ఉన్నారు. అనే విషయాన్ని అన్ని సంఘాలు ఏకగ్రీవంగా స్పష్టం చేశాయి. అందువల్ల కుల జనాభాపై ఖచ్చితమైన లెక్కింపు చేపట్టి, దానికి అనుగుణంగా శాసనసభ టికెట్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రతినిధిత్వం కల్పించాల్సిన అవసరం ఉందని తీర్మానించారు. ఈ సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీను ఏర్పాటు చేయగా, రిటైర్డ్ ఆర్?డీఓ హుస్సేన్ ను అన్ని సంఘాలు ఏకగ్రీవంగా జేఏసీ చైర్మన్?గా ఎన్నుకున్నారు. డా. ఉమర్ ముక్తార్ పిలుపు మేరకు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువనాయకులు, యువ సంఘాలు, అన్ని దూదేకుల కుల సంఘాలు ఒకే వేదికపైకి రావడం ఈ సమావేశానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సమావేశంలో దూదేకుల సమాజానికి సంబంధించిన, విద్య, ఉపాధి, ఆరోగ్యం, సంక్షేమ పథకాల్లో తగిన వాటా అన్నింటినీ ప్రభుత్వ స్థాయిలో సాధించేందుకు సమిష్టిగా పోరాడాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, వివిధ రాష్ట్ర స్థాయి కమిటీల నాయకులు, అనుబంధ కుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై, ఈ ఐక్యతా ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ ఐక్యతతో దూదేకుల సమాజం ఇకపై తన హక్కుల సాధన దిశగా బలమైన అడుగులు వేయనుందని సమావేశం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం లో మాజీ ఫెడరేషన్ చైర్మన్ బాబన్, రాష్ట్ర సంఘం అధ్యక్షుడు బుజ్జి, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్స్ , మహిళా అధ్యక్షురాలు మస్తానమ్మ, రఫీ , ఆదోని సాయి బాబు, ఎస్ ఎస్ బాజీ, హన్ను భాయ్, మన్సూర్ అక్బర్, డిజి అక్బర్ అలీ, రిటైర్డ్ డీఎస్పీ మహబూబ్ భాషా, రాజమండ్రి సుబహాన్, ఖాదర్ భాషా, మైనారిటీ నాయకులు నాగూర్ హుస్సేన్, అనంతపురం జిల్లా సంఘం అధ్యక్షులు ఖాసిం, కార్యదర్శి మాబు సాబ్, తాడపత్రి నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ దస్తగిరి, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ హుస్సేన్, నారాయణపురం మాబు సాబ్, అన్ని జిల్లాల సంఘ నాయకలు ఉద్యోగ సంఘం నాయకులు, అనుబంధ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నిబద్ధత కలిగిన కార్యకర్తలకే ప్రాధాన్యం

**ప్రజా భూమి, ఎన్.పి కుంట**



నిబద్ధత కలిగిన కార్యకర్తలకే ప్రాధాన్యం ఉంటుందని వజ్ర భాస్కర్ రెడ్డి తెలిపారు కార్యకర్తల సంక్షేమం, అభ్యున్నతికే ఎల్లప్పుడూ కృషి చేసే నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్త పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ఆక్టివిటీ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక శివాలయం సమీపంలోని కమ్యూనిటీ భవనంలో మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ విభాగం కార్యదర్శి పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మండల పరిశీలకులు బత్తల హరిప్రసాద్ హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వజ్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, మండల పరిధిలో సుమారు 1,500 మందితో పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు సంస్థాగత నిర్మాణంలో తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి కమిటీల ఎంపిక చేపడతామని, అనుబంధ విభాగాల కమిటీలను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహిళలు, యువతకు కమిటీల్లో కీలక స్థానం కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చే వరకు సోషల్ మీడియా విభాగం అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.ప్రజలతో మమేకమై వారి సమస్యలపై స్పందించే వారికి కమిటీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, బాలకృష్ణ నాయుడు, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక కవి వేమన

**–మూఢనమ్మకాలను రూపుమాపిన మహోన్నత వ్యక్తి**

**–ఘనంగా యోగి వేమన జయంతి**



**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

ఆధునిక సమాజంలో విలువలతో కూడిన సమాజం నిర్మించడానికి, తన రచనలతో మూఢనమ్మకాలను రూపు మాపడానికి యోగి వేమన కృషి అభినందనీయమని వేణురెడ్డి అన్నారు. అదివారం యెగి వేమన జయంతిని పురస్కరించుకుని రెడ్డి జెఏసి ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని అర్.అండ్.బి గెస్ట్ హౌస్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బెంగళూరు రోడ్డులోని వేమారెడ్డి సర్కిల్ వరకు కొనసాగింది. అక్కడ వేమన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మారుతి లేవుట్ రెడ్డి సంఘం స్థలంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జెఏసి అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాకవి యోగి వేమన సరళమైన పద్యరూపంలో సమాజంలోని సాంఘిక అసమానతలు, ఆర్థిక వ్యత్యాసాలు, విగ్రహారాధన, మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాలు, సామాన్యులకు అర్ధమయ్యే విధంగా అందించి సమాజ మార్పుకు తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. పతనమవుతున్న విలువలు కళ్ళకు కట్టినట్లు చెప్పారన్నారు. వాటి విలువలు కాపాడాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. సమాజంలోని కుళ్ళును రూపుమాపేందుకు భావజాలంతో అందించి సామాజిక మార్పు కోరిన ప్రజాకవి విశ్వకవి యోగివేమన అందరికీ ఆదర్శమన్నారు. పండిత, పామరులకు అర్ధమయ్యే రీతిలో ఆటవెలది ఛందస్సులో పద్యాలను శతకంగా రాసిన ప్రజాకవి, సామాజిక చైతన్యం, స్ఫూర్తి నింపిన విశ్వకవి వేమన అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు రమేష్ రెడ్డి, సతీష్ నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, మదన గోపాల్ రెడ్డి, ప్రవీణ్



## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని రావిగుంటపాలెం నుండి నిడిగుర్తి వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి రావిగుంట పాలెం వద్ద ఆర్ అండ్ బి ఈ.ఈ రామాంజనేయ, డి.ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఏ.ఈ చిన్నరాయుడు పర్యవేక్షణలో భూమి పూజ జరిగింది. ఈ పూజ కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు.మధుసూదన్ రెడ్డి, మాజీ టిడిపి మండలాధ్యక్షుడు దువ్వూరు.అజిత్ కుమార్ రెడ్డి తదితరులు, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. మూడు కోట్ల రూపాయల వ్యయంతో రావి గుంటపాలెం నుండి నిడిగుర్తి వరకు ఎనిమిది కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మాణం జరుగుతుందని ఈ ఎనిమిది కిలోమీటర్లు 270 మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మిస్తారని ఆర్ అండ్ బి ఈ.ఈ రామాంజనేయ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు కోట శ్రీనివాసులు, టిడిపి అధికార ప్రతినిధి కుంచం.దయాకర్, టిడిపి నాయకులు మామిడి.గోవిందయ్య, బుజ్జిగేంద్ర, ఎంభేటీ.పోలయ్య, ప్రసాద్, రమేష్, కాంట్రాక్టర్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## తిరుమూరు గ్రామంలో ఘనంగా ఓటరు దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం తిరుమూరు గ్రామంలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యత, ప్రజా స్వామ్యంలో ఓటు విలువ పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కుంచం దయాకర్ మాట్లాడుతూ..ఓటు అనేది ప్రతి పౌరునికి ఉన్న అత్యంత విలువైన హక్కు అని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటరు కీలక పాత్ర పోషిస్తాడని వివరించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ తిరుమూరు శ్రీనివాస ఆచారిని కుంచం దయాకర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమూరు గ్రామ విఆర్ఓ హరిబాబు, బి.ఎల్.ఓ. కామేశ్వరి, ఓటర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఓటరు దినోత్సవ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి...

## తిరుమలలో వైభవంగా రథసప్తమి వేడుకలు

**సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి దంపతులు**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుమల



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో రథసప్తమి సూర్య జయంతి పర్వదినం



అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నేడు ఆదివారం ఉదయం శ్రీవారి ఆలయ మాడ వీధుల్లో జరిగిన సూర్యప్రభ వాహన సేవలో తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్. దివాకర్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. సూర్యోదయ సమయంలో సూర్య కిరణాలు స్వామివారి పాదాలను తాకుతుండగా..ఏడు గుర్రాలతో కూడిన సూర్యప్రభ వాహనం పై మలయప్ప స్వామివారు భక్తులకు కనువిందు చేశారు. ఈ విశేష ఉత్సవంలో డాలర్స్.దివాకర్ రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..రథసప్తమి రోజున శ్రీవారిని సూర్యప్రభ వాహనం పై దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమన్నారు. ఆ ఏడుకొండల వాడి ఆశీస్సులు, సూర్య భగవానుడి అనుగ్రహం ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బిఆర్ నాయుడు, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు, దేవస్థానం బోర్డు సభ్యులు, దేవస్థానం ఉన్నతాధికారులు, అధికారులు, ఇతర ప్రముఖులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు...

## రథసప్తమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.నెలవల.విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని రజక కాలనీలో వెలసి ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన రథసప్తమి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ



నెలవల సుబ్రహ్మణ్యంలు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చదలవాడ. మోహనకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించి, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారికి పూజలు నిర్వహించి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల.విజయశ్రీ పార్థసారథి దంపతులతో పాటు మాజీ ఎంపీ నెలవల.సుబ్రహ్మణ్యంలను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట శ్రీపోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, కురుగొండ పిఎసిఎస్ చైర్ పర్సన్ డాక్టర్ దారా.అంకయ్య, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట.రమేష్, పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా.వెంకట రమణారెడ్డి, కె.గోపాల్ రెడ్డి, పేరం శెట్టి శ్రీరామ్ ప్రసాద్, పెళ్లకూరు గోపాలకృష్ణ, అవధానం, మైలారి రాజశేఖర్, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జివిఆర్ నాయుడు, పొట్లపూడి.రాజేష్, వినుకొండ ధనుంజయ, నిత్య కృష్ణారెడ్డి, కాపులూరు.చక్రపాణి, బల్లి ముత్యాలయ్య, తెలుగు మహిళా నాయకులు చెందేటి.సుజాత, సంపూర్ణమ్మ తుపాకుల.కన్నెమ్మ, చిట్టేటి.రేవతి, హైమావతి, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## ఓటు దేశ దశ, దిశను నిర్దేశిస్తుంది

**16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్**




ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు

ఓటు దేశ దశ దిశను నిర్దేశిస్తుందని సత్యవేడు తహసిల్దార్ రాజశేఖర్ తెలిపారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా సత్యవేడు మండల కేంద్రంలో తహసీల్దార్ రాజశేఖర్, ఎస్ఐ సాయినాథ్ చౌదరి ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన ర్యాలీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రారంభమై ఆర్టీసీ బస్టాండు మీదుగా గడియారం కూడలి వరకు కొనసాగి మరల తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా బస్టాండు, గడియారం కూడలి వద్ద ఓటు హక్కు ప్రాధాన్యత పై విద్యార్థులు, ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ పూనారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఓటు హక్కు పై విద్యార్థులకు, స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ..నేడు ఆదివారం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ప్రజలకు విద్యార్థులకు ఓటు విలువ, ఎన్నికలలో ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశం ఇక్కడ పౌరులందరూ తమ ఓటు హక్కు ద్వారా తమ నాయకులను ఎన్నుకునే అధికారం ఉంది. ఓటు అనేది ప్రజల అభివృద్ధి కొరకు సమాజంలోని సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతినిధులను ఎన్నుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రతి ఓటు ఎంతో ప్రాముఖ్యమని దేశ దిశా, దశను నిర్దేశిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఓటును ప్రతి భారతీయ పౌరునికి రాజ్యాంగం హక్కుగా ప్రసాదించిందన్నారు. కాబట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మీ గ్రామాలలో నివాస ప్రాంతాలలోని స్థానికులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి ప్రజలను చైతన్య పరచాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సత్యవేడుకు చెందిన వయోవృద్ధులను, ఈ కార్యక్రమ కార్యనిర్వహణకు సహకరించిన ఉపాధ్యాయులను తహసిల్దార్ రాజశేఖర్ సన్మానించారు. ఈ క్రమంలో వ్యాస రచన క్విజ్ పోటీలలో ప్రతిభను కనపరిచిన పలు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ త్యాగరాజు, దలవాయి అగ్రహారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథం, దాస్, బాబు, జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పరంధామయ్య, జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఢిల్లీ బాబు, అబ్దుల్లా, రెవిన్యూ సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు...

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం- కోట తాసిల్దార్ జయ జయ రావు




ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట తాసిల్దార్ కార్యాలయం నందు ఆదివారం ఓటర్ల దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ జయ జయ రావు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని కుల మాత వర్గ భాష ప్రభావితం కాకుండా ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీనియర్ సిటిజనులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. మహిళా సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు జయ జయ రావు మాట్లాడుతూ..భారత ఎన్నికల సంఘం ఆవిర్భావించిన రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా ఓటర్లల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు విలువలను తెలుసుకోవాలని, ఓటు యొక్క ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోట తాసిల్దార్ కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు...

## అన్ని దానాలలో అన్నదానం అత్యంత గొప్పది -శ్రీ ప్రతాప్ స్వామీజీ

**తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో నిత్య అల్పాహార వితరణ కార్యక్రమం ప్రారంభం**

ప్రజా భూమి ప్రతినిధి , తిరుపతి



విశిష్టరథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆవరణలో నిత్య అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రారంభ దినాన సుమారు 500 మందికి పైగా అల్పాహారం అందజేశారు.ఈ సందర్భంగా ప్రతాప్ స్వామీజీ మాట్లాడుతూ,



“అన్ని దానాలలో అన్నదానం అత్యంత గొప్పదని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే నిజమైన మానవ సేవ” అని పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా అనేక మంది గర్భిణీలు చికిత్స నిమిత్తం తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు అధిక సంఖ్యలో ఇక్కడ వైద్య సేవలు పొందుతున్నారని, అలాంటి వారి అవసరాలనుదృష్టిలో పెట్టుకొని ప్రతిరోజూ ఉదయం అల్పాహారం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.అన్నపూర్ణ దేవి ఆశీస్సులతో ఈ నిత్య అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని ప్రతాప్ స్వామీజీ స్పష్టం చేశారు. ఈ సేవా కార్యక్రమానికి సహకారం అందించి, అనుమతులు మంజూరు చేసిన ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవా ఫౌండేషన్ సభ్యులు రామచంద్ర రెడ్డి, గంగాధర్ ,ప్రవీణ్ మరియు సేవాభిలాషులు పాల్గొన్నారు . సమాజంలో సేవాభావాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పలువురు ప్రశంసించారు.

## 18 ఏళ్లు నిండిన యువతీ,యువకుడు ఓటరుగా నమోదు చేసుకువాలి

**బి సి సెల్ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచు రామాచారి సూచన**

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు




ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా యల్లసిరి స్కూల్ నందు బి సి సెల్ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచు రామాచారి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజంలో పెద్దల అనుభవాన్ని గౌరవిస్తూ, పలువురు సీనియర్ సిటిజన్లను శాలువాలు, పూలమాలలతో గూడూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచు రామాచారి ఘనంగా సత్కరించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు విలువను గుర్తించి ప్రజాస్వామ్య నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.గూడూరు నియోజక వర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెంచురామ చారి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని, ఓటు ద్వారానే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం సాధ్యమవుతుందని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి , నాయకులు గుండుబోయిన రామయ్య,విఆర్ఓ కోటయ్య, బూత్ కో - కన్వీనర్ జాన్ మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోట అంబేడ్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

**ఈ నెల 20 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు (ఏ.వి.ల్ )**

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్లో నూతన ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డా.బీ.ఆర్ అంబేడ్కర్ గురుకుల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు (ఏ.వి.ల్ ) ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 19 వరకూ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు. అర్హులైన విద్యార్థులు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చు లేదా స్కూల్ లో అయినా సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు...

## వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులని పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



ప్రముఖ వ్యాపార వేత్త వెంకటరెడ్డి సతీమణి డాక్టర్ శ్రీదేవి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదిత మే. మామండూరు గెస్ట్ హౌస్ వద్ద వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు అమరనాథ్ రెడ్డి, పులివర్తి నాని. శ్రీదేవి రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కిరణ్ కుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, పులివర్తి నాని. అనంతరం శ్రీదేవి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## రథసప్తమి చక్రస్నానంలో పాల్గొన్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



లోకకళ్యాణం కాంక్షిస్తూ రథసప్తమి చక్రస్నానంలో పాల్గొన్న తుడా ఛైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి దంపతులు. హిందువుల అత్యంత పవిత్రమైన పర్వదినం రథసప్తమి ని పురస్కరించుకుని తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డి, తన సతీమణితో కలిసి నేడు చక్రస్నాన మహోత్సవంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ మాట్లాడుతూ.. ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుని జయంతి రథసప్తమి నాడు స్వామివారి చక్రస్నానంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఇది తమపూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. సూర్య భగవానుని అనుగ్రహం, శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని తాను మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు

సోమవారం 26 జనవరి 2025

# సూర్యోపాసన పర్వం రథసప్తమి

## రథసప్తమి సందర్భంగా ప్రజాభూమి ప్రత్యేక కథనం

ప్రజాభూమి గూడూరు ఆర్సి ఇంచార్జి కట్టా.జనార్దన్



కోటి సూర్యమండల మధ్యస్థయైన త్రిపురసుందరీ దేవి తన మూల స్థానాన్ని సూర్యుడి యందే నిలుపుకున్నది. అంటే సౌర శక్తి అనంత శక్తి భాండాగారం. ఇంతటి పౌరాణిక, వైజ్ఞానిక ప్రభావంతో వెలుగుతూ..సృష్టి మొత్తాన్ని, వెలిగించేది కనుకనే రథ సప్తమి పర్వదినమైంది. అనగనగా ఒక రాజు, ఆ రాజుకు కలగక కలగక ఒక కుమారుడు కలిగాడు. కానీ అతడు వికలాంగుడు. రాజుకు ఆనందం, మహాదుఃఖం ఏకకాలంలో కలిగి ఏం చేస్తే కొడుకు ఈ వైకల్యం నుంచి బయట పడతాడో తెలుసుకునే ప్రయత్నం చేశాడు. ఆ క్రమంలో ఒక మునిని కలుసుకున్నాడు. తన సమస్యను విన్న వించుకున్నాడు. ముని తన దివ్య శక్తితో తెలుసుకుని, 'రథసప్తమీ పర్వదినాన, జీవిత కాలమంతా సూర్యుణ్ణి చూడకుండా గడిపి నందున ఆ నాటి శరీరం, అందుకోవలసిన



సూర్య శక్తిని అందు కోలేదు. కనుక సౌర చైతన్య శక్తి లభించని కారణంగా..పుష్టిలేని అంగాలతో ఈ జన్మ ఎత్తాడు' అన్నాడు. మహానుభావా! పరిష్కారం మార్గ నిర్దేశనంగా దొరికింది. సూర్యోపాసనా విధిని నిర్వర్తించి నా కుమారుని ఈ యాతన నుంచి తప్పించి రాజ్యానికి ఉత్తమ వారసుణ్ని అందిస్తాను. ధన్యుణ్ణి!' అంటూ రాజు కర్తవ్యోర్ముఖుడైనాడు. వైజ్ఞానిక దృక్పథంలో ఈ కథను అన్వయించుకున్నప్పుడు, శరీరానికి, ప్రకృతికి, పంచభూతాలకు, అంతెందుకు సర్వసృష్టికీ సౌరశక్తి అత్యవసరమని తెలుస్తుంది. ఇంతకీ సౌరశక్తికి మూలమైన సూర్యుడి శక్తి ఏమిటి? దీనిని విడమరచి చెప్పేది రథసప్తమి. రవి, సూర్య, భాను, అర్క, భాస్కర, దివాకర, ఆదిత్య వంటి అనేక నామాలతో సూర్యుడు అందరికీ పరిచయమే. ఇవి కాక మరికొన్ని పేర్లు ఉన్నాయి. ఇవి సూర్యుడి కర్మనిష్ఠను అనుసరించి ఏర్పడ్డాయి. వెలుగుని, చైతన్యాన్ని నిరంతరం ప్రసరిస్తాడు కనుక సవిత. ఎవరూ చొరబడలేని చోటికి చొచ్చుకుని వెళతాడు కనుక సూర్యుడు. శూన్య గగనంలో ప్రయాణిస్తాడు కనుక ఖగ చైతన్య శక్తిని అమృతప్రాయంగా అందరికీ పంచుతాడు కనుక పూష కోటాను కోట్ల కిరణాలను ధరిస్తాడు కనుక గభస్తిమంతుడు. బంగారపు తొలివర్ణం, నెమ్మదిగా పచ్చనై, ఆపై తెల్లనై, మెల్లగా కెంజాయగా మారుతూ, పగటిని వెలిగిస్తుంది కనుక స్వర్ణరేతస్కుడు. ఇవన్నీ సూర్యుడి కలాపాన్ని సూచించే పేర్లు, సూర్యుడి రథాన్ని గేయ చక్రమంటుంది లలితా సహస్రనామం. ఆ రథాన్ని నడిపించే గుర్రాలు ఆకుపచ్చ వర్ణంలో ఉంటాయి. ఆ గుర్రాలకు సప్త అని పేరు. ప్రతి సూర్యకిరణంలో ఏడు రంగులు ఇమిడి ఉన్నాయి. నిజానికి ఆ ఏడు రంగులు, ఏడుగురు సూర్యారాధకులైన వ్యక్తులు. అందులో విశ్వామిత్రుడు ఒకరు. భూమితో మొదలయ్యే ఏడు లోకాలకు సూర్య కాంతి, రథ సప్తమినాడు దేదీప్యంగా అందుతుంది. నిశ్శబ్దం నుంచి శబ్దం పుట్టినట్లు, శూన్యం నుంచి పుడతాయి కనుక సూర్యకిరణాలకు మరీచులని పేరు. ఒక కొయ్యను వడ్రంగి ఏ విధంగా అందమైన బొమ్మగా తీర్చిదిద్దుతాడో..ఆ విధంగానే సూర్యుడు సర్వ సృష్టికి ప్రాణ శక్తిని, రూప లావణ్యాలను, పుష్టిని సమకూరుస్తాడు. కనుక సూర్యుడికి త్వష్ట అని పేరు అంటే వడ్రంగి అని అర్థం. కాలాన్ని పగలు, రాత్రులుగా, తిథులను, మాసాలను, ఋతువులను, ఆయనాలను, సంవత్సరాలను చైతన్యా కృతులుగా తీర్చిదిద్ది, అనుభవరససిద్ధం చేస్తాడు, సూర్యుడు! వేదనాదం నభో మండలం నుంచి భూమండలం చేరటం వెనుక, మేఘాల అందాలను ఇనుమడిస్తూ మెరిసే మెరుపుల వెనుక, జలధారతో స్నేహం వెనుక ఉన్నదంతా సూర్య చలనమే. మహాగగనానికి తానొక్కడే చక్రవర్తి. కనుక సూర్యుడికి వ్యోమనాథుడని పేరు. ఊహను నిజం చేస్తన్నట్టుంటాడు కనుక ఆయనకు కవి అని పేరు. అందుకే రవిగా అన్నీ చూడలేకపోయినా..కవిగా అన్నీ చూస్తాడని లోకోక్తి. గ్రహ తారకా గణాన్ని క్రమంగా నడిపించేది సూర్యుడే. విష్ణువు వలె సూర్యుడు సర్వ వ్యాప్తి. వేద పఠనానికి, క్రతువులకు జీవ కోటి కార్యకలాపాలకు ఆయన కర్మసాక్షి. సర్యుడుదయించే తూర్పు దిక్కు పడమటి దిక్కలు రెండూ వందనీయాలు. అనివార్యమైన జీవుడి జనన మరణాలకు అవి సంకేతాలు. కోటి సూర్యమండల మధ్యస్థయైన త్రిపురసుందరీ దేవి తన మూల స్థానాన్ని సూర్యుడి యందే నిలుపుకున్నది. అంటే సౌర శక్తి అనంత శక్తి భాండాగారం. ఇంతటి పౌరాణిక, వైజ్ఞానిక ప్రభావంతో వెలుగుతూ..సృష్టి మొత్తాన్ని, వెలిగించేది కనుకనే రథ సప్తమి పర్వదినమైంది. మాఘ సప్తమి తిథి నుంచి సూర్యకిరణాలు వేడిని, వెలుగును, శక్తిని, ధాతుపుష్టిని, మరింత సమృద్ధం చేసుకుని, ప్రకృతికి పచ్చదనాన్ని, జీవులకు వెచ్చదనాన్ని, అందునా అధ్యాత్మ సాధకులకు అంతరంగ దర్శనాన్ని, వైజ్ఞానికులకు అన్వేషణా తీవ్రతని, జాతి, మత, వర్గ, వర్ణాతీతమైన స్థాయిలో ప్రసరించే రథ సప్తమి, సూర్యో పాసనలో ఒక మహత్తరమైన భూమిక, ఈ క్షణం నుంచి జీవుడి ప్రయాణాన్ని వడివడిగా సాగించే మహా చోదక శక్తి అనుభవమవుతుంది. అవిద్య ఆనాచారం, అస్పష్టత, అహంకారం అనబడే చీకటిని నశింపజేసే వినాశక శక్తి, దేహ, మనో బుద్ధులను వికాసమానం చేయగల శక్తి, సూర్య కిరణాలలో ఉన్నాయి. తన శక్తి ద్వారా సృష్టికి మంగళాన్ని అనుగ్రహిస్తాడు కనుక ఆయనకు శంభువని పేరు. పాప, శాప, తాపాల వలననే మానవ జన్మ కలుగుతుంది. 'ర'కారం రవి బీజంగా, 'అ' కారం అగ్ని బీజంగా, 'మ'కారం చంద్రబీజంగా 'రామ' శబ్దం ఏర్పడింది. రాముడు జన్మెత్తినది సూర్య వంశం. రావణ వధకు ముందు అగస్త్యులవారు శ్రీరామచంద్రునికి ఉపదేశించినది ఆదిత్య హృదయం..ఆదంతా సూర్య ఉపాసనా మంత్రం. అంతటి మహాశక్తి మండల శాసన కర్త రథానికి సారథి. అనూరుడు! ఊరువులు లేనివాడు. కదిలించే సూర్య దేవుడికి, కదలలేని అనూరుడు రథ సారథి. జీవితంలో ఇమిడిన వైవిధ్యమిదే. సకలాంగులు తాము నిర్వర్తించవలసిన కర్తవ్యాన్ని అలక్ష్యం చేస్తూ జీవితాన్ని చెడగొట్టుకుంటే వారే నిజమైన వికలాంగులు. రథ సప్తమి జాతిని శక్తిమంతం కమ్మంటున్నది. ఈ పర్వదినం వెనుక ఇంత సర్వభావనః సంభారమున్నది...

## కళత్తూరు గ్రామంలో ఘనంగా ఓటరు దినోత్సవ వేడుకలు





ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

తిరుపతి జిల్లా కేవీబీపురం మండలం కళత్తూరు గ్రామంలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యత, ప్రజాస్వామ్యంలో ఓటు విలువపై అవగాహన కల్పించే జనసేన థామస్ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేవీబీపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి థామస్ మాట్లాడుతూ, ఓటు అనేది ప్రతి పౌరునికి ఉన్న అత్యంత విలువైన హక్కు అని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటరు కీలక పాత్ర పోషిస్తాడని వివరించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సత్యవేడు నియోజకవర్గ యస్సి సెల్ అధ్యక్షులు వి సాధు మాట్లాడుతూ అర్హుడైనా ప్రతి పౌరుడూ ఓటు హక్కును వినియోగించూ కోవాలని తెలియజేయడం జరిగింది. చెందిన సీనియర్ సిటిజన్ కళత్తూరు వరయ్యాని జనసేన థామస్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళత్తూరు గ్రామ విఆర్ఓ ఉష వీఆర్ ఏ మునస్వామి కూటమి నాయకులు బాబు,జయకుమార్,స్టాలిన్,విమల్,కిరణ్, గుణ,సులోచమ్మ,సుజీవన, ఓటర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఓటరు దినోత్సవ వేడుకలు గ్రామంలో విద్యార్థులు కు ఆటల పోటీలు ,మహిళలకు మొగ్గులు పోటీలు గెలిచానవారికి,బహుమతలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.



## ఒక్క ఓటే దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది

### -తహసిల్దార్ డి.లక్ష్మినారాయణ

ప్రజాభూమి ప్రతినిధి
- బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు ఆదివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మండల తహసిల్దార్ డి.లక్ష్మి నారాయణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే నాయకులను ఎన్నుకునే శక్తి ఒక్క ఓటు ద్వారానే లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని అందువల్ల ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాకుండా ఒక బాధ్యత కూడా అని అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ఎన్నికల్లో తప్పనిసరిగా పాల్గొన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిపుష్టి చెందుతుందన్నారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉ ండటం ఆందోళనకరమని పేర్కొంటూ..ప్రతి ఓటు దేశాభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరు జాబితాలో చేరేలా.. బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా మార్చడమే దీని ప్రధాన ఉద్దేశమని వివరించారు. భారత ఎన్నికల సంఘం 1950 జనవరి 25న స్థాపించబడిన సందర్భంగా ప్రతి సంవత్సరం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని యువతలో అవగాహన పెంచడంతో పాటు ఎన్నికల ప్రక్రియలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించడమే దీని లక్ష్యమని తహసిల్దార్ డి.లక్ష్మినారాయణ తెలిపారు...

## పంచ గ్రంధావిష్కరణ సాధనతో జన్మ సార్థకత చేసుకోండి -ఎస్.సి.వి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి క్షేత్రం మహత్యాన్ని తెలియజేస్తూ.. రచింపబడిన పంచ గ్రంథాలను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్.సి.వి నాయుడు ఆవిష్కరించారు. ప్రసన్న దొరస్వామి రచించిన శ్రీకాళహస్తీశ్వరుని మహత్యం, జ్ఞానామృతం వంటి గ్రంథాలను ఎస్.సి.వి నాయుడు ఆవిష్కరించి ఆధ్యాత్మికవేత్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్.సి.వి నాయుడు మాట్లాడుతూ.. పుస్తకాలు చదవడం ఎంతో ముఖ్యమని పుస్తకాల్లో చెప్పబడిన విషయ జ్ఞానాన్ని గ్రహించి నిరంతర సాధన చేయాలన్నారు. సర్వేశ్వరుని స్మరించుకుంటూ నిరంతరం సాధన చేసి ధ్యానం యోగ ద్వారా భగవంతునికి అనుసంధానమై మానవ జన్మని సార్థకత చేసుకొని మోక్ష కైవల్యం పొందాలన్నారు. సకల సృష్టిలో మానవ జన్మ అత్యున్నత మైనదని ఈ జన్మ సార్థకతకు మోక్షం పొందాలంటే మానవుడులోని 13 రకాల రాక్షస గుణాలను జయించి ఆధ్యాత్మిక చింతనతో పరోకార బుద్ధితో జన్మను సార్థకత చేసుకునే దిశగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు వెంకయ్య, జోత్స్న , స్థానిక నాయకులు భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ నామాల కాలవ శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

ప్రజాభూమి ప్రతినిధి,
రామచంద్రపురం



రథసప్తమి పురస్కరించుకుని రామచంద్రాపురం మండలంలో ఉన్న నామాల వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకుల. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మారుమోగింది. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామం నామాల కాలువ గట్టుపై ఉన్న నామాల వెంకటేశ్వర స్వామి వారికి రథసప్తమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి పాలు పెరుగు వెన్న నెయ్యి తేనె వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు ఆలయ అర్చకులు. అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు నామాల కాలువలో స్నానం ఆచరించి స్వామి వారి అభిషేకంలో పాల్గొన్నారు. ఈ నామాల కాలుగులో స్నానం ఆచరిస్తే సకల పాపాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం.

## తుమ్మలగుంటలో రథసప్తమి వేడుకలు.

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



తిరుపతి జిల్లా తుమ్మల గుంటలో కల్పవృక్షం పై రాజమన్నార్ గా శ్రీ కల్యాణ వేంకటేశ్వరుని విహారం.తుమ్మలగుంట లోరథసప్తమి వేడుకల్లో ఐదవ వాహనంగా కల్పవృక్షం పై అధిరోహించిన స్వామి వారు. సప్త వాహనాల పై విహరించే



శ్రీ కల్యాణ వేంకటేశ్వరునికి కర్పూర హారతులతో మొక్కులు చెల్లించిన భక్తులు. కల్పవృక్షం పై స్వామివారు దేవేరులతో కలసి కొలువు దీరియుండగా దర్శిస్తే భక్తుల కోరికలు తీరుతాయని విశ్వాసం. కల్పవృక్ష వాహనసేవలో కర్పూర హారతులు పట్టి తమ కోర్కెలు స్వామి, అమ్మవార్లకు చెప్పుకున్న భక్తులు. కల్పవృక్ష వాహనం పై విహరించే స్వామి వారికి అడుగడుగునా హారతులు పట్టిన భక్తులు...

## ఉపసర్పంచ్ రాజా ఆధ్వర్యంలో తాగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం

### బి.ఎన్ కండ్రిగలో ప్రజలకు ఊరట

ప్రజాభూమి ప్రతినిధి -
బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో తాగునీటి లీకేజీ సమస్య కారణంగా నెలలుగా ఎదురవుతున్న సమస్యకు ఉప సర్పంచ్ రాజా ఆధ్వర్యంలో శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించిన



ఉపసర్పంచ్ రాజా వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని మరమ్మత్తు పనులను విజయ వంతంగా పూర్తి చేయించారు. గ్రామం లోని కీలక ప్రాంతాల్లో తాగునీటి పైప్ లైన్ లీకేజీ వల్ల నీటి వృథా జరుగడంతో పాటు సరఫరాలో అంతరాయం ఏర్ప డింది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపసర్పంచ్ రాజా స్వయంగా పర్యవేక్షణ చేపట్టి తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఫలితంగా లీకేజీ సమస్య పూర్తిగా నియంత్రణలోకి వచ్చి ప్రజలకు మళ్లీ నిత్యావసరమైన తాగునీరు సక్రమంగా అందుతోంది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటంతో గ్రామస్తులు ఉపసర్పంచ్ రాజా నాయకత్వాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పై స్పందిస్తూ అభివృద్ధి పనుల్లో ముందుండే నాయకుడిగా రాజా గుర్తింపు పొందుతున్నారు...

## శ్రీ శ్రీ శ్రీ మునీశ్వరిస్వామి ఆలయ దేవస్థాన కమిటీలో ధలిత భక్తులకు స్థానం లేక పొవ్వుట చాల శోచనీయము

### ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేధిక

జప్రజా భూమి ప్రతినిధి-
వెంకటగిరి టౌన్



తిరుపతి జిల్లా దక్కిలి మండలం అత్తల సిద్దవరం గ్రామంలో ఎన్నో తారల నుండి కొలువు తీరిన శ్రీ శ్రీ శ్రీ మునీశ్వరిస్వామి వారి ని చుట్టు ప్రక్కల గ్రామల నుండి వివిధ మండలం నుండి వివిధ జిల్లాల నుండి ఇతర రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేసి ధర్శనం చేసుకొని వారి మొక్కులు తీర్చు కుంటారు ఈ క్రమం లో దేవస్థానం దినదిన అభివృద్ధి చెందుతుంధి ఐతే 16 సంవత్సరాల మున్నుపు ఏర్పాటు చేసిన దేవస్థాన కమిటీలో రెడ్డిలు నాయుడులు కాపులు బిసి కులాలు వున్నారు కానీ ధలిత భక్తులకు స్థానం లేక పొవ్వుట చాల శోచనీయము దీనిని ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నరు.

## శుభోదయ నూతన హోటల్ ప్రారంభం

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి -
తిరుపతి



తిరుపతి రూరల్ మండల తిరుచానూరు పంచాయతీలో శుభోదయ నూతన హోటల్ ప్రారంభోత్సవం. నూతన హోటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య



అతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన హోటల్ యాజమాన్యం. హోటల్ లో అల్పాహారం కొనుగోలు చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

## గరుడ వాహన సేవలో పాల్గొన్న తుడా ఛైర్మన్.డాలర్స్ దివాకర్ రెడ్డి దంపతులు

ప్రజాభూమి ప్రత్యేక
ప్రతినిధి - తిరుపతి



కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారికి అత్యంత ప్రీతిపాతమైన గరుడ వాహన సేవలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, వారి సతీమణి కలిసి పాల్గొన్నారు. రథసప్తమి రోజున గరుడ వాహనంపై సర్వాలంకార భూషితుడై భక్తులకు అభయమిస్తూ తిరుమాడ వీధులలో విహరించిన మలయప్ప స్వామివారిని డాలర్స్ దివాకర్ రెడ్డి



దంపతులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గోవింద నామ స్మరణల నడుమ, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ సేవలో వారు స్వామివారికి కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన ఆ శ్రీనివాసుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నట్లు తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో నగరాభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతంగా జరిగేలా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ అధికారులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## భవన నిర్మాణ కార్మికుల సంఘం ఘనంగా..నియోజవర్గ మహాసభలు - భారీ ర్యాలీ ప్రదర్శన

### మేస్త్రీలకు ఇంటిస్థలాలు పక్కా ఇళ్లు మంజూరు చేసి ప్రత్యేకంగా మేస్త్రీ కాలనీ ఏర్పాటు చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం




తిరుపతి జిల్లా వరదయ్యపాలెం కేబీజీ కళ్యాణ మండపంలో ఆదివారం ఎఐటియుసి అనుబంధంగా ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంఘం నియోజవర్గ మహాసభలను నియోజవర్గ కార్యదర్శి కోటేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వరదయ్య పాలెం బస్టాండు నుంచి కల్యాణ మండపం వరకూ డప్పు మేళాలతో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రబాబు, కోశాధికారి వాణి, నియోజవర్గ గౌరవాధ్యక్షుడు చిన్నిరాజ్, ప్రసంగిస్తు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు, కార్మిక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి ప్రతి ఏటా ఆర్థిక సాయం అందించాలని న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలని పిలుపుఇచ్చారు. అనంతరం నియోజవర్గ కార్యదర్శి కోటేశ్వరావు, మేస్త్రీ కోటి మాట్లాడుతూ..మేస్త్రీలకు ఇంటి స్థలాలు పక్కా ఇళ్లు మంజూరు చేసి ప్రత్యేకంగా మేస్త్రీ కాలనీ ఏర్పాటు చేయాలనీ కోరారు. మేస్త్రీలు అందరూ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా వి.సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులుగా చంద్రయ్య, అంకయ్య, ప్రధాన కార్యదర్శిగా పూడి.రమణయ్య, కార్యదర్శిగా లోకయ్య, సభ్యులుగా చెంగయ్య, గురుస్వామి, ఈసుబు ఆలీ, తంగరాజు, శ్రీను, మర్రెయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంకి చేయూతనిచ్చి సహాయ సహకారాలు అందించిన సింగిల్ విండో చైర్మెన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డికి, నైస్ స్కూల్ కరస్పాండెంట్ మోహన్, జనసేన నాయకుడు జానకిరాం యాదవ్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు భరణి బాస్, టీడీపీ నియోజకవర్గ కో - ఆర్డినేటర్ కూరపాటి.శంకర్ రెడ్డి, ఎంపీపీ పద్మావతి దామోదర్ రెడ్డి లకు ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన వైసీపీ నాయకుడు మాజీ సర్పంచ్ చిన్నా, ద్రోణాచారికి కృతజ్ఞతలు తెలిపారు...

## ఘనంగా చంద్రగిరి మండల హిందూ సమ్మేళనం




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

తిరుపతి జిల్లా చంద్రగిరిలోని మురళీకృష్ణ దేవాలయ ఆవరణలో హిందూ సమ్మేళనం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలం నలుమూల గ్రామాల నుంచి హిందూ భక్తులు హాజరై హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న ముఖ్య వక్త మహేష్ తిరుపతి విభాగ్ ప్రచార ప్రముఖ్ మాట్లాడుతూ..సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి అవసరమైన పంచ పరివర్తనాల గురించి విషదంగా వివరించారు. కుల, వర్గ, ప్రాంత, రాజకీయ భేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఐక్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ చెట్టు నాటడంతో పాటు ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా విడనాడాలని సూచించారు. పౌరులుగా తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భారతీయ సంస్కృతి మూలమైన ఉమ్మడి కుటుంబ వ్యవస్థను కాపాడుతూ..తదుపరి తరాలకు విలువలను అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానికంగా తయారైన ఉత్పత్తులను వినియోగించడం ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం శ్రీనివాస మంగాపురంలోని లలితా పీఠాధిపతులు శ్రీశ్రీ స్వస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ..ప్రతి హిందూ ఇంట్లో హిందూ ఆచార వ్యవహారాలను ఆచరిస్తూ మన సాంప్రదాయాలను మన పిల్లలకు వాళ్ల పిల్లలకు అందించాలని మరియు ఆచరింప చేయాలని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమం చంద్రగిరి గ్రామంలోని శ్రీకోదండరామ ఆలయం నుంచి చుట్టుపక్కల గ్రామస్తులు భజనలు, కోలాటం ఊరేగింపులతో మురళీకృష్ణ దేవాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా వక్త గంగవరం శ్రీదేవి, విశ్రాంత ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు, జంగం.రూపేంద్ర, జింకా.తిరుమలేష్ తదితరులు పాల్గొన్నరు...

## ఓటర్ దినోత్సవ వేడుకల్లో చిట్టమూరు రెవెన్యూ అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో చిట్టమూరు రెవెన్యూ అధికారులు ఓటు దశ దిశను నిర్దేశిస్తుందని చిట్టమూరు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా చిట్టమూరు మండల కేంద్రంలో చిట్టమూరు రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన ర్యాలీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రారంభమై కొత్తగుంట వరకు కొనసాగి మరల తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుంది.ఈ సందర్భంగా కొత్తగుంట కూడలి వద్ద ఓటు హక్కు ప్రాధాన్యతపై విద్యార్థులు, ఉపాధ్యాయులు,రెవిన్యూ సిబ్బంది మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ పూనారు. తదనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఓటు హక్కు పై విద్యార్థులకు, స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిట్టమూరు ఆర్ ఐ సుధారాణి మాట్లాడుతూ నేడు ఆదివారం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ప్రజలకు విద్యార్థులకు ఓటు విలువ, ఎన్నికలలో ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.భారతదేశం ప్రజాస్వామ్య దేశం ఇక్కడ పౌరులందరూ తమ ఓటు హక్కు ద్వారా తమ నాయకులను ఎన్నుకునే అధికారం ఉంది. ఓటు అనేది ప్రజల అభివృద్ధి కొరకు సమాజంలోని సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతినిధులను ఎన్నుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రతి ఓటు ఎంతో ప్రాముఖ్యమని దేశ దిశా దశను నిర్దేశిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా జూనియర్ అసిస్టెంట్ హర్ష మాట్లాడుతూ ఓటును ప్రతి భారతీయ పౌరునికి రాజ్యాంగం హక్కుగా ప్రసాదించిందన్నారు,.కాబట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మీ గ్రామాలలో ,నివాస ప్రాంతాలలోని స్థానికులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి ప్రజలను చైతన్య పరచాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సత్య వేడుకు చెందిన వయోవృద్ధులను, ఈ కార్యక్రమ కార్య నిర్వహణకు సహకరించిన వాళ్లనును చిట్టమూరు రెవెన్యూ అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## 16వ జాతీయ ఓటు దినోత్సవం యర్రవారిపాలెం

ప్రజాభూమి ప్రతినిధి - యర్రవారిపాలెం.




16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో యర్రవారిపాలెం రెవెన్యూ అధికారులు ఓటు దశ దిశను నిర్దేశిస్తుందని తెలిపారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా.. యర్రవారిపాలెం మండల కేంద్రంలో రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన ర్యాలీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం నుండి మండల డెవలప్మెంట్ ఆఫీస్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కూడలి వద్ద ఓటు హక్కు ప్రాధాన్యత పై విద్యార్థులు, ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ పూనారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఓటు హక్కు పై విద్యార్థులకు, స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు మోడల్ స్కూల్ విద్యార్థులు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు...

## తెలుగుదేశం పార్టీలోకి కో - ఆప్షన్ సభ్యులు వెల్తూరు సుకుమార్

ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం పరిధిలోని నాదెండ్లవారి కండ్రిగ పంచాయతీ సర్వారెడ్డి కండ్రిగ, పిండిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్యనేత మరియు సూళ్లూరుపేట మండల ప్రజా పరిషత్ కో - ఆప్షన్ సభ్యుడు వెల్తూరు.సుకుమార్ మరియు నాదెండ్లవారి కండ్రిగ పంచాయతీ సర్పంచ్ వెల్తూరు.ప్రియదర్శిని సుధీర్ వీరితో పాటు వార్డు సభ్యులు మరియు వైసీపీ నాయకులు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల.విజయశ్రీ మరియు మాజీ ఎంపీ, సూళ్లూరుపేట టీడీపీ ఇంచార్జ్ నెలవల.సుబ్రమణ్యం సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి సాదరంగా ఆహ్వానం పలికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నన్ను నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మరియు మాజీ ఎంపీ సూళ్లూరుపేట టీడీపీ ఇంచార్జ్ నెలవల.సుబ్రమణ్యం తెలిపారు...

## పన్నీరు కాల్వ చెంగా రెడ్డికి నివాలి

### ఎమ్మెల్సీ సిపాయి.సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు



తిరువతి జిల్లా తొట్టంబేడు మండలంలోని కొత్త కండ్రిగ గ్రామంలో పన్నీరు కాల్వ చెంగారెడ్డి స్వర్గస్థులయ్యారు. ఆయన పార్థివ దేహానికి ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి.సుబ్రహ్మణ్యం ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఆదివారం నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, బాలాజీ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



శ్రీపద్మావతి అమ్మవారు కొలువైన తిరుచానూరులో దైవభక్తి, సేవా తత్పరత, మంచితనానికి మారు పేరుగా గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకులు, తిరుచానూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, శ్రీపరాశరేశ్వర ఆలయ మాజీ చైర్మన్, పొక్కాలమ్మ ఆలయ ధర్మకర్త సి.శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డిని దుస్సాలువాతో ఘనంగా సన్మానించి, ఆయన సేవా కార్యక్రమాలను కొనియాడారు. శ్రీపద్మావతి అమ్మవారి దివ్య ఆశీస్సులతో శ్రీధర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు. ఆయన సేవా భావన, సామాజిక కార్యక్రమాల పట్ల చూపుతున్న నిబద్ధతకు ఈ వేడుకలు నిదర్శనంగా నిలిచాయి...

## సత్తిబాబు టిఫిన్ షాప్ నిర్వాహకుల దౌర్జన్యం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయానికి సమీపంలోని సమాజం వీధిలో ఉన్న సత్తిబాబు టిఫిన్ షాప్ నిర్వాహకులు వినియోగదారుల పై దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అత్యంత చిన్న స్థలంలో నిర్వహిస్తున్న ఈ టిఫిన్ షాప్‌లో అధిక ధరలు వసూలు చేయడమే కాకుండా..ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో కూడా తీవ్రమైన నిర్లక్ష్యం కనబడుతోందని పలువురు కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుచానూరు మొత్తం ప్రాంతంలో ఇతర టిఫిన్ షాపులతో పోల్చితే ఇక్కడ ఒక మసాలా దోశ, పూరీలు వంటి సాధారణ టిఫిన్లకు కూడా అసాధారణంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని స్థానికులు తెలిపారు. ధరలు ఎందుకు ఎక్కువగా ఉన్నాయని ప్రశ్నించిన వినియోగదారుల పై నిర్వాహకులు దురుసుగా మాట్లాడటం, అవమానకరంగా ప్రవర్తించడం, కొన్ని సార్లు పార్సెల్‌లను విసిరివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకంగా ఆలయానికి వచ్చే భక్తులు, బయటి ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు ఈ షాప్ నిర్వాహకుల ప్రవర్తన వల్ల తీవ్ర అసహనానికి గురవుతున్నారని తెలుస్తోంది. కనీస మర్యాద, వినియోగదారుల పట్ల గౌరవం లేకుండా ప్రవర్తించడం వల్ల తిరుచానూరు ప్రతిష్టకు కూడా భంగం కలుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనల పై సంబంధిత మున్సిపల్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ విభాగం, వినియోగదారుల పరిరక్షణ అధికారులు తక్షణమే స్పందించి సత్తిబాబు టిఫిన్ షాప్ పై తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధిక ధరలు, నాణ్యత లేని ఆహారం, దౌర్జన్య ప్రవర్తన పై కఠిన చర్యలు తీసుకుంటేనే వినియోగదారులకు న్యాయం జరుగుతుందని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు...

## పద్మావతి అమ్మవారు వాహనాలే కాదు - భక్తుల విశ్వాసాలను మోస్తున్న వాహన సేవకులు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో రథసప్తమి సందర్భంగా.. అమ్మవారు వివిధ వాహనాల పై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహనోత్సవాల్లో కీలక పాత్ర పోషిస్తున్న వారు వాహనాలు మోసే సేవకులు. అమ్మవారి వాహనాలను భుజాల పై మోసుకుంటూ.. అమ్మవారి ప్రతి విశేషాన్ని భక్తుల మధ్యకు తీసుకెళ్లే ఈ సేవకులు నిజంగా ప్రశంసనీయులు. ఎండ, వర్షం, రాత్రి పగలు అన్న తేడా లేకుండా అమ్మవారి సేవే ధ్యేయంగా..భక్తి భావంతో వాహన సేవ చేస్తూ తమ శ్రమను సమర్పిస్తున్నారు. రథసప్తమి రోజున అమ్మవారు సూర్యప్రభ, చంద్రప్రభ, గరుడ, హంస, శేషాది వాహనాలపై విహరిస్తుండగా.. ఆయా వాహనాలను మోసే సేవకులు అమ్మవారి నామస్మరణతో సేవలందిస్తున్నారు. అమ్మవారి దర్శనంతో భక్తులు పులకించిపోతుంటే ఆ ఆనందానికి కారణమయ్యేది ఈ వాహన సేవకుల త్యాగమేనని చెప్పవచ్చు. తరతరాలుగా ఈ సేవను కొనసాగిస్తూ వస్తున్న కొందరు సేవకులు, ఇది ఉద్యోగం కాదు.. అమ్మవారి ఆశీర్వాదంగా భావించి సేవ చేస్తున్నామని చెబుతున్నారు. అమ్మవారి కృపతో కుటుంబాలు సుఖసంతోషాలతో ఉన్నాయని ఈ సేవ తమ జీవితంలో ఒక అదృష్టమని వారు భావిస్తున్నారు. పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకువచ్చే ఈ వాహన సేవకుల సేవలను గుర్తించి వారి త్యాగానికి సమాజం తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు అభిప్రాయపడుతున్నారు...

## పన్నీరుకాల్వ చెంగారెడ్డి భౌతిక కాయానికి నివాళు లర్పించిన - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు



తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం కేంద్రంలోని జ్ఞానమ్మ కండ్రిగ గ్రామం కొత్త కండ్రిగ మాజీ జడ్పిటిసి సభ్యులు పన్నీరుకాల్వ వెంకటాచలం తండ్రిగారైన చెంగారెడ్డి స్వర్గస్తులయ్యారు వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి బొజ్జల.రిషితా రెడ్డి తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజు నాయుడు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రంగమనేని చెంచయ్య నాయుడు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు...

## గండుపల్లి గోవిందయ్య కు డాక్టరేట్ ప్రధానం ..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



నియోజకవర్గ పరిధిలోనియర్రావారిపాళ్యం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గండుపల్లి గోవిందయ్య సాహిత్యంలో చేసిన కృషికి ఫలితంగా హైదరాబాదులో ఆదివారం మనం ఫౌండేషన్ వారు గౌరవ డాక్టరేట్ తో పాటు పద్మ ప్రతిభ జాతీయ అవార్డును అందచేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వారు మాట్లాడుతూ గోవిందయ్య రాసిన శుభోదయ సూక్తులు, తెలుగు నేర్చుకుందాం ఇలా, శతసూక్తి మందారం,వంటి పుస్తకాలు రాయడం పేద విద్యార్థులకు కావలిసిన పుస్తక సామాగ్రిని సొంత నిధులతో ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం ముందస్తు కార్యక్రమంలో భాగంగా ఈ జాతీయ అవార్డులను ప్రధానం చేయడం జరిగిందని ఫౌండేషన్ వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సినీ నిర్మాత రేలంగి నరసింహారావు, సినీ యాక్టర్ బిన్నీ, మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ కే చక్రవర్తి, ముఖ్య అధ్యక్షులు గుప్తాతదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ మంత్రి పరసారత్నం

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట



తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని గొట్టిప్రోలు గ్రామ పంచాయతీలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆదివారం మాజీ మంత్రి పరసారత్నం బహుమతులు అందజేశారు. ఏపీ ఎఫ్ అండ్ కస్తూరి ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా..మాజీ మంత్రి పరసారత్నం తల్లిదండ్రులైన పరసా పండయ్య, రోశమ్మల జ్ఞాపకార్థం గొట్టిపోలు గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యానగర్ కు చెందిన గణేష్ జట్టు విజేతగా నిలిచింది. గొట్టిప్రోలు జట్టు రన్నర్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల.రామిరెడ్డి, గొట్టిప్రోలు సర్పంచి పరసా.వెంకటరమణయ్య మాజీ సర్పంచ్ తిరుపాల్, డాక్టర్ గోపీనాథ్, రామచంద్ర నాయుడు, వెంకటసుబ్బయ్య నాయుడు పలువురు నాయకులు పాల్గొన్నారు...

## శ్రీ శక్తి పీఠం లో వైభవంగా రథసప్తమి పూజలు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్నశ్రీ శక్తి పీఠం నందు ఆదివారం రథసప్తమిలి సందర్భంగా మంత్ర మహేశ్వరీ , శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతి మహాస్వామిని వారి ఆధ్వర్యంలో శ్రీ సూర్య నమస్కార సహిత అరుణ పారాయణ మరియు మహా సౌర యాగములి నిర్వహించడం జరిగినది. వేద పండితులు శాస్త్రోక్త ప్రకారంగా సూర్య నమస్కారాలు చేస్తూ అరుణ పారాయణం చేసి భక్తుల చేత సంకల్పము చెప్పించారు. అనంతరం రుత్విక్కులు శ్రీ మహా సౌరయాగం నిర్వహించారు.శ్రీ శ్యామలాదేవి నవరాత్రి ఉత్సవములలో భాగముగా అమ్మవారిని వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో



అలంకరించి, సాయంత్రం పూజ శ్రీ మాతాజీ వారి చేతుల మీదుగా దర్బారు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ తీర్థప్రసాదాలు, మరియు దేవతలకు సమర్పించిన అన్న ప్రసాదం అందజేశారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1, Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh,
Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

సోమవారం 26 జనవరి 2025

# యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలి

- అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ● పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు
- 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి● యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలి
- ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- మై ఇండియా మై ఓటు అనే థీమ్ తో ముందుకు వెళ్లాలి
- 18 సంవత్సరాల నిండిన యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి : నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



ఓటు యొక్క ప్రాధాన్యత గురించి తెలిసికొని ప్రతి ఒక్కరు ఓటు హక్కు ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం నందు 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, మునిసిపల్ కమిషనర్ మౌర్య, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. ఉమ, కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని అందరి చేత ఎన్నికల ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు గురించి అవగాహన కల్పించేలా జిల్లా కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ మౌర్య, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్, విద్యార్థులు తో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను తెలిసికొని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.. మన దేశ జనాభా సుమారు 150 కోట్లు దాటిందని ఎక్కువ శాతం ఓటర్లు మన దేశంలో ఉన్నారు. ప్రపంచం లోని అతి పెద్ద ప్రజాస్వామ్యం భారత దేశశీలో అతిపెద్ద ఓటర్స్ ఉన్నారు, వివిధ భాషలు, సంస్కృతులు కలిగిన భారత దేశంలో ఎలాంటి నిష్పక్షపాతం లేకుండా సీరియస్ గా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 1951 సంవత్సరంలో మొట్టమొదటి ఎన్నికల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. వెస్టన్ కంట్రీలో మహిళలకు ఓటు హక్కు లేదని, తర్వాత 21 సంవత్సరాలకి ఓటు హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా అతిపెద్ద సంస్థ ఎదిగింది అని ఎంతోమంది గొప్ప ఎలక్షన్ కమిషనర్లు ఉన్నారని తెలిపారు. వారి ఆధ్వర్యంలో ఇండియాలో జరుగుతున్న ఎన్నికల తీరును ఇతర దేశాల వారు కూడా గమనించడం జరిగిందని తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని రోజురోజుకు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలి మరియు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకున్న వారి యొక్క వివరాలను వన్ మినిట్ లో తెలుసుకుని అవకాశం వారి వివరాలు తెలుసుకునేంత టెక్నాలజీ పెరిగిందని తెలిపారు. ఎవరి ఓటును తొలగించే అవకాశం ఉండదని తెలిపారు. అర్బన్ లో ఓటు హక్కు వినియోగించుకు కొనిశాతం ఎక్కువ శాతం ఉందని, పట్టణాల్లో కూడా ఓటు హక్కు శాతం పెరిగేలా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లలు యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని మిమ్మల్ని పాలించే వారిని పారదర్శకంగా ఎన్నుకునే అవకాశం మీ చేతుల్లో ఉందని తెలిపారు. చాలా ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ఏటా జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య దేశం లో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకొని వారి అమూల్య మైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎన్నో ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మై ఇండియా మై ఓటు హక్కు అనే థీమ్ తో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, ఈ సంవత్సరం మై ఇండియా మై ఓటు అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. యువత ఓటు హక్కును వినియోగించుకునే వారి శాతం ఎక్కువ ఉండాలని ఓటరుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం అనే విషయాల పైన అవగాహన కలిగి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఎన్నికలకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకురావడం జరిగిందని ఓటు హక్కు వినియోగించుకోవడం అనేది చాలా ముఖ్యమైనదని ప్రతి ఒక్కరు ఓటరుగా గుర్తింపు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కార్యక్రమాలలో ప్రతిభ కనపరిచిన ప్రశంస పత్రాలు జిల్లా కలెక్టర్ అందజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం అంశంపై కాంపిటీషన్లో పాల్గొనీ విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు జిల్లా కలెక్టర్ అందచేశారు. గత కొన్ని ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్ కు జిల్లా కలెక్టర్, కమిషనర్ మౌర్య తో కలిసి ఘనంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్షన్స్ సూపర్డెంట్ రమేష్ బాబు, తాసిల్దార్ సురేష్ బాబు, పవన్, విద్యార్థులు,సీనియర్ సిటిజన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మై ఇండియా..... మై ఓటు హక్కు థీమ్ ను వినియోగించుకోండి

## - జాయింట్ కలెక్టర్ గోవిందరావు..!

### చంద్రగిరి తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం..



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

సమాజంలో 18 సంవత్సరాలు వయసు యువతీ యువకులు మై ఇండియా..... మై ఓటు హక్కు థీమ్ ను వినియోగించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు కోరారు. ఆదివారం చంద్రగిరి తహశీల్దార్ కార్యాలయంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఆర్డీవో రామ్మోహన్, తహశీల్దార్ శివరామ సుబ్బయ్య సీనియర్ సిటిజన్స్ ని సన్మానించారు. మన ఓటు మన ఆయుధం అని నినదిస్తూ చంద్రగిరి తహసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు తహసిల్దార్ శివరామ సుబ్బయ్య కార్యాలయపు సిబ్బంది, బి ఎల్ వో లు ఓటర్లతో ర్యాలీ నిర్వహించారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహించి ఆయన ప్రతిజ్ఞ చేయించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి నూతన ఓటు కార్డులను అందించారు. అనంతరం ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యతను, ఓటు వినియోగ ప్రయోజనాలను సబ్ కలెక్టర్ వివరించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి టవర్ క్లాక్ వరకు కార్యాలయ సిబ్బంది, బిఎల్ ఓ లు, ఓటర్లతో ర్యాలీ నిర్వహించారు. 18సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత,ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, ఎటువంటి ఒత్తుడలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని రెవెన్యూ సిబ్బంది, ఓటర్ల చే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సీనియర్ సిటిజన్స్, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాసాగార్డెన్ అంబేడ్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

## -ఈ నెల 20 నుంచి దరఖాస్తుల స్వీకరణ

## -ప్రిన్సిపల్ మాధవిలత



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి కాసాగార్డెన్ డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు ప్రిన్సిపల్ మాధవిలత ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్‌లో నూతన ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. మిగిలిన సీట్ల భర్తీ..6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు వివిధ తరగతుల్లో ఉన్న ఖాళీ సీట్లను కూడా అర్హులైన విద్యార్థులతో భర్తీ చేయనున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుంది. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి 19. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. సాంకేతిక ఇబ్బందులు ఉన్నా లేదా ఇతర సమాచారం కావాలన్నా నేరుగా పాఠశాలకు వచ్చి సంప్రదించవచ్చును ఆసక్తి గల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు గడువులోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని ప్రిన్సిపాల్ కోరారు...

# ఎస్.ఎల్.ఎన్ సాగరమాల క్రిష్ సిటీలో రైతుల ఆందోళన



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని పెరికిలంపాటి కండ్రిక గ్రామం వద్ద సాగరమాల రహదారి పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన ఎస్ఎన్ఎల్ సాగరమాల క్రిష్ సిటీలో ఆదివారం పెరికలంపాటి కండ్రిగ సర్పంచ్ శేఖర్ ఆధ్వర్యంలో గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ..ఎస్ఎన్ఎల్ సాగరమాల క్రిస్ సిటీ యాజమాన్యం వారు పంచాయతీ అప్రూవల్,తుడా అప్రూవల్ లేకుండా అక్రమంగా లేఅవుట్ వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని తెలిపారు. తమ గ్రామానికి చెందిన స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించి లేఔట్ లో కలుపుకున్నారని తెలిపారు. దీనితో గ్రామస్తులు స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరికిలింపాటి కండ్రిగ గ్రామ చెరువు నుండి వెళుతున్న వరవకాలవను ఆక్రమించి లేఅవుట్ వేశారని అన్నారు. దీనితో భారీ వర్షాల కారణంగా చెరువులు నిండితే నీరు పోయే దారి లేక తమ పంట పొలాలు నీట మునుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. విన్నమాల పంచాయితీ, తుడా అప్రూవల్ లేకుండా లేఅవుట్ వెంచర్ వేసి ప్రజలను మోసం చేస్తూ ప్లాట్లు విక్రయిస్తున్న ఎస్ఎన్ఎల్ సాగరమాల క్రిస్ సిటీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు. క్రిస్ సిటీ యాజమాన్యం వారుఆక్రమించిన వరవ కాలవను విడిపించి రైతులను ఆదుకోవాలని కోరారు. స్మశాన వాటిక స్థలాన్ని ఇప్పించాలని అన్నారు. ఈ విషయమై కలెక్టర్,ఆర్డిఓ దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. గ్రామ రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు...

# ప్రజాస్వామ్యం ఓటుతోనే సాధ్యం




ప్రజాభూమిప్రతినిధి – నగరి

ప్రజాస్వామ్యం ఓటుతోనే సాధ్యమని ఆర్డీఓ అనుపమ అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బస్టాండు ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటుచేశారు. అనంతరం స్థానిక పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతను తెలిపే వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. సీనియర్ ఓటర్లను, నూతన ఓటర్లను సత్కరించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఓటు హక్కును బాధ్యతాయుతంగా ఉపయోగించుకో వాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఓటు ఆవశ్యకతను అందరికీ వివరించారు. రాజులు, నవాబుల పాలనకు స్వస్తి పలికి ప్రస్తుతం ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకునే ప్రజాస్వామ్య పాలనకు వచ్చామని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందన్నారు. ఓటరు గుర్తింపు కార్డును ఆధార్తో ప్రతి ఒక్కరూ అనుసంధానం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 224 పోలింగ్ కేంద్రాలు ఉండగా 66 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఓటు నమోదుతోపాటు ఓటు వేయడం కూడా ఓటరు కర్తవ్యమన్నారు.

**ఓటు విలువ ప్రతిఒక్కరు తెలునుకోవాలి**

ఓటు విలువ ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని డాక్టర్ ఎంఎస్ఎంఎన్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ జి.మంజుల సూచించారు. ఆదివారం విద్యార్థులకు కళాశాలలో ఓటు విలువ, ఓటునమోదుపై అవగాహన ఏర్పరిచారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అ ధికారి బ్రహ్మానందం, అధ్యాపకులు సుదర్శనబాబు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ధనూజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పఠాన్ కాలేషా మృతి వైఎస్సార్సీపీకి తీరని లోటు

## -ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్ తండ్రి పఠాన్ కాలేషా ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ సమయంలో రష్ ఆసుపత్రి అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం స్థానికంగా లేకపోవడం వలన సంఘటన తెలుసుకున్న ఆయన ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని జయరాంరావు వీధిలోని పఠాన్ ఫరీద్ స్వగృహానికి చేరుకొని పరామర్శించారు. పఠాన్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పఠాన్ కాలేషా మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ఆయన కృషి మాటల్లో చెప్పలేమని ఆవేదన వ్యక్తం చేశారు. పఠాన్ కాలేషా మృతి సమయంలో స్థానికంగా లేకపోవడం వలన రాలేకపోయానని సిపాయి సుబ్రమణ్యం చెప్పారు. పఠాన్ పరామర్శించిన వారిలో శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ పాలకమండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక.శ్రీనివాసులు, ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, రత్నం రెడ్డి, గోర, ఆరిఫ్, ఉదయగిరి తేజు, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాస్వామ్య పరిరక్షణ, వ్యక్తి స్వేచ్ఛకు ఓటు హక్కే వజ్రాయుధం

**మై ఇండియా.... మై ఓటు హక్కు థీమ్ ను పాటించండి.**



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

ప్రజాస్వామ్య పరిరక్షణ, వ్యక్తి స్వేచ్ఛకు ఓటుహక్కు ఓ వజ్రాయుధం లాంటిదని డిప్యూటీ తహశీల్దార్ అమృత అన్నారు. ఆదివారం ఆర్సీపురంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, సీనియర్ సిటిజన్లకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకొని పొందాలన్నారు. ఓటు హక్కు.... జన్మహక్కని, మై ఇండియా.... మై ఓటు హక్కు అనే థీమ్ తో ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం నుండి ఆర్ సి పురం ప్రధాన కూడలి వరకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ నిర్వహించి, ప్రధాన కూడలి వద్ద మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీనియర్ సిటిజనులకు కార్యాలయ ఆవరణంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ప్రదీప్ నాయుడు, వెంకటరమణ, నరసింహులు, రాజశేఖర్, ఝాన్సీ రాణి, శ్రీనివాసులు,, కార్యాలయ సిబ్బంది వంశీకృష్ణ, రూపవతి, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# సప్త వాహనాల్లో సిరులతల్లి అభయం




ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో ఆదివారం రథసప్తమి వేడుకలు భక్తుల జయజయ ధ్వానాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే భానుని తొలి కిరణాలు సూర్యప్రభ వాహనం పై కొలువైన అమ్మవారిని తాకడంతో భక్తులు దర్శనం చేసుకుని ఆనందపరవశులయ్యారు. ఉదయం 7 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమైన వాహన సేవలు మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగాయి. ఈ సమయంలో అమ్మవారు హంస, అశ్వ, గరుడ, చిన్నశేష వాహనాల పై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. సాయంత్రం 3.30 నుంచి 4.30 గంటల వరకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనం తదితర ద్రవ్యాలతో అమ్మవారికి విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారు చంద్రప్రభ, గజ వాహనాల పై భక్తులకు దర్శనమిచ్చారు...

# ఎంజీఎం హాస్పిటల్ లో ఘనంగా రథ సప్తమి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

రథ సప్తమి పండుగ సందర్భంగా శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ నందు ఆదివారం వేద పండితులతో శాస్త్రోక్తంగా డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ రథ సప్తమి వేడుకల్లో డైరెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సూర్య భగవానుని ప్రార్థించానని తెలిపారు. శ్రీకాళహస్తి ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎంజీఎం హాస్పిటల్స్ స్థాపించామని అందరూ సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ వివేక్ చైతన్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరికీ రథసప్తమి పర్వదిన శుభాకాంక్షలు.



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

ఆరోగ్య ప్రదాత, ప్రత్యక్ష దైవం ఆ సూర్య భగవానుడి అనుగ్రహంతో మన నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి.నాని సతీమణి పులివర్తి.సుధా రెడ్డి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ..ప్రకృతిని పరమాత్మగా ఆరాధించే అత్యున్నతమైన సంస్కృతి మనది. చీకటిని చీల్చుతూ లోకానికి వెలుగు నిచ్చే ప్రత్యక్ష దైవం, ఆయురారోగ్య ప్రదాత శ్రీ సూర్య నారాయణ మూర్తి జన్మించిన ఈ రథసప్తమి పర్వదినం మనందరికీ ఎంతో పవిత్రమైనది. ఈ శుభ సందర్భంలో ఆ భాస్కరుని దివ్య కిరణాలు మన చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఇంటిని తాకి, కొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఆ సూర్య భగవానుడి అనుగ్రహంతో మన నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మన స్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను అని అన్నారు. లోక బాంధవుడైన సూర్య దేవుని ఆశీస్సులతో మన రైతన్నలకు పాడి పంటలు సమృద్ధిగా కలగాలని, మన నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ పండుగ మన అందరి కుటుంబాల్లో సరికొత్త కాంతులు నింపాలని ఆశిస్తున్నానని తెలిపారు...



# రథసప్తమి సందర్భంగా చంద్రగిరిలో ఊరేగినశ్రీ కోదండరామ స్వామి..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి లోనిశ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో రథసప్తమి సందర్భంగా స్వామివారికి ఉదయం సుగంధ ద్రవ్యాలతోపంచామృతాభిషేకము నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు కట్టి,బంగారు ఆభరణాలు,సువాసనలు వెదజల్లే పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు నిర్వహించారు.అనంతరం ఉత్సవమూర్తిని వాహన మండపమునకు తీసుకువచ్చి విశేషాలంకరణ గావించి,ఆదివారం చంద్రగిరి పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాస బట్టర్, టెంపుల్ సూపర్డెంట్ జ్ఞాన ప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దినేష్, ఆలయ సిబ్బంది బెల్లంకొండ ప్రసాద్ , సెక్యూరిటీ రాజశేఖర్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఏఈఆర్ఓగా నగరి తహసీల్దార్

ప్రజాభూమిప్రతినిధి – నగరి

జిల్లా ఉత్తమ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నగరి తహసీల్దార్ రవికుమార్ అవార్డు అందుకున్నారు. ఆదివారం చిత్తూరులో నిర్వహించిన ఓటర్ల దినోత్సవ వేడుకల్లో ఆయన అవార్డును అందుకున్నారు.